ప్రజాశక్తి

శుక్రవారం 2 మే 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

అమరావతికి చట్టబద్ధత దక్కేనా?

- ప్రధాని హామీ కోసం రైతుల ఎదురుచూపు
- 10 ఏళ్లయినా పిన్ కోడ్, ఎస్‌టిడి, ఐఎస్‌డి కేటాయించని కేంద్రం
- పల్లె-పట్టణమో తెలియకుండా రాజధాని నిర్మాణాలు
- పట్టాలెక్కని మెగా కార్పొరేషన్
- కాగితాల్లోనే నగరాలు...వాస్తవంలో అన్ని గ్రామాలే...

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

అమరావతికి చట్టబద్ధత కల్పించాలన్న డిమాండ్ తెరపైకి వచ్చింది. గత ప్రభుత్వం ఐదేళ్ల పాటు రాజధాని అమరావతిని నిర్వీర్యం చేసి మూడు రాజధానుల పేరుతో విశాఖపట్నంను పరిపాలన రాజధానిగా ప్రకటించడంతో గందరగోళం ఏర్పడింది. ప్రధానంగా రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతుల భవిష్యత్తు అంధకారంలో చిక్కుకుంది. గత ప్రభుత్వం తీసుకున్న మూడు రాజధానులకు వ్యతిరేకంగా 1631 రోజులు ఉద్యమం చేశారు. మళ్లీ టిడిపి అధికారంలోకి వచ్చినా తమ భవిష్యత్తుపై రాజధాని రైతుల్లో ఆందోళన నెలకొంది. మళ్లీ వైసిపి ప్రభుత్వం వస్తే తమ పరిస్థితి ఏమిటనే ప్రశ్నను సిఎం చంద్రబాబు వద్ద రాజధాని రైతులు వ్యక్తం చేశారు. దీంతో రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తామని చంద్రబాబు

అమరావతిలో బహిరంగ సభ వేదిక

నేడు రాజధాని పనులకు శ్రీకారం

ప్రారంభించనున్న ప్రధాని మోడీ

రాష్ట్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనులకు ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం శ్రీకారం చుట్టనున్నారు. రూ.49,040 కోట్లతో శాశ్వత హైకోర్టు, సచివాలయం, అసెంబ్లీ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. దీనిలో భాగంగానే ఐఎఎస్, ఐపిఎస్, మంత్రులు, ఎంఎల్‌ఎల నివాసాల పనులను కూడా ప్రారంభించనున్నారు. అలాగే రాష్ట్రంలోని పలు రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారి నిర్మాణ పనులను వర్చువల్‌గా ప్రారంభిస్తారు. పూర్తయిన గుంటూరు -గుంతకల్ రైల్లే ఎలక్ట్రిఫికేషన్, డబ్లింగ్ ప్రాజెక్టును వర్చువల్‌గా ప్రారంభిస్తారు. విజయవాడ-ఖాజీపేట మూడో రైల్వే లైను ఏర్పాటుకు, డిఆర్‌డివో, డిపిఐపి, నాయ్, రైల్వే ప్రాజెక్టులకు మొత్తం రూ.57,962 కోట్లతో చేపట్టిన, చేపట్టనున్న ప్రాజెక్టులకు ప్రధాని శ్రీకారం చుట్టనున్నారు. కృష్ణాజిల్లా గుల్లలమోదలో రూ.1000 కోట్లతో క్షిపణి పరీక్షా కేంద్రం పనులను ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా జరిగే బహిరంగ సభకు 5 లక్షల మందిని సమీకరించేందుకు కసరత్తు పూర్తి చేశారు. వివిధ జిల్లాల నుంచి ప్రజలు సభకు వచ్చేందుకు వీలుగా 7 వేల బస్సులు, వెయ్యి కార్లు పార్కింగ్‌కు ఏర్పాట్లు చేశారు. ప్రధాని వేదికపై 14 మందికి అవకాశం కల్పించనున్నారు. వేదిక ముందు రాజధానికి భూములిచ్చిన రైతులకు ప్రత్యేక గ్యాలరీని ఏర్పాటు చేశారు.

రైల్వేస్టేషన్లో విస్తృత తనిఖీలు

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్ర రైల్వే ఐజిపి ఐసి (పిఅండ్‌ఎల్) ఎం.రవి ప్రకాష్, విజయవాడ రైల్వే పోలీస్ సూపరింటెండెంట్ రాహుల్ దేవ్ సింగ్ ఆదేశాలు, విజయవాడ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ రైల్వే పోలీస్ జీ రత్నరాజు సూచనల మేరకు గురువారం జిఆర్‌పి సిఐ జె.వి.రమణ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. పహల్గాంలో ఉగ్రదాడి, రాజధాని అమరావతిలో ప్రధాని పర్యటన నేపథ్యంలో విజయవాడ రైల్వేస్టేషన్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అనుమానితులను, సంఘ విద్రోహశక్తులను గుర్తించే నిమిత్తం డిఎఫ్‌ఎండిఎస్, హెచ్‌హెచ్‌ఎండిఎస్, బిడి బృందాలు, డాగ్స్ స్క్వాడ్,, ఎంఎల్‌సిడిఎస్ డివైసెస్ ద్వారా ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. నిరంతర నిఘా వ్యవస్థతో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎవరైనా అనుమానితులు గానీ, బ్యాగులు, వస్తువులుగానీ కనిపిస్తే వెంటనే 139కు, రైల్వే పోలీస్ అధికారులకు తెలియజేయాలని కోరారు.

(పూర్తి వివరాలు లోపలి పేజీల్లో)

విజయవాడ అన్నపూర్ణ ముతా సెంటరులో జరిగిన మేడే కార్యక్రమం, ప్రదర్శనలో సిఐటియు, ప్రజా సంఘాల నేతలు ఎ.వి.నాగేశ్వరరావు, సిహెచ్.బాబూరావు తదితరులు

వాడవాడలా మేడే

- అరుణ పతాక ఆవిష్కరణలు
- పలు సేవా కార్యక్రమాలు
- 8 గంటల పని విధానం అమలు, లేబర్ కోడ్ల రద్దుకు డిమాండ్
- మేడే స్ఫూర్తితో మతోన్మాదం, ఉగ్రవాదంపై ఐక్య పోరుకు నేతల పిలుపు

మేడే సందర్భంగా గరువారం వాడవాడలా అరుణ పతాకాలు రెపరెపలాడాయి. ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల వ్యాప్తంగా సిపిఎం, సిఐటియు ఆధ్వర్యాన కార్మికుల నివాస, పని ప్రాంతాల్లో జండావిష్కరణలు, పలు సేవా కార్యక్రమాలు విస్తతంగా జరిగాయి. పలు సేవా కారక్రమాలు నిర్వహించారు. విజయవాడ నగరంలో 120 సెంటర్లలో పతాకావిష్కరణలు జరిగాయి. పలు కేంద్రాల్లో మజ్జిగ, స్వీట్లు, బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేశారు. కోలాటం, డప్పులతో వేలాది మందితో ఉత్సాహపూరితంగా మేడే కార్యక్రమాలు జరిగాయి. విజయవాడ అన్నపూర్ణ ముతా సెంటర్‌లో ఏర్పాటు చేసిన సభలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏ.వి నాగేశ్వరరావు, రాష్ట్ర పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ సి.హెచ్.బాబురావు మాట్లాడుతూ ఎనిమిది గంటల పని విధానం అమలు, లేబర్ కోడ్‌ల రద్దుకు మేడే స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మతోన్మాదం, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఐక్య పోరాటం చేయాలన్నారు.

మచిలీపట్నంలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు; జి.కొండూరులో జరిగిన పతాకావిష్కరణ దృశ్యం

సామాజిక, ఆర్థిక భద్రతకు భరోసా : మంత్రి కొల్లు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : ప్రజల సామాజిక, ఆర్థిక భద్రతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందనిరాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలోని పలు ప్రాంతాల్లో ఆయన గురువారం పర్యటించి పేదలకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దాదాపుగా 64 లక్షల మందికి, మచిలీపట్నం నియోజకవర్గంలో దాదాపుగా 30 వేల మందికి పింఛన్లు అందిస్తున్నామన్నారు. ఏపీఎస్‌ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ బండి రామకష్ణ, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సింహాచలంలో గోడ కూలి మరణించిన వారికి సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున అండగా నిలుస్తామని అన్నారు. రాష్ట్ర ప్రజల కలల రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. రాజధాని నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని కోరారు.

మచిలీపట్నంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

ఎపిపిఎస్‌సి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

3 నుండి ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఈనెల 3 నుండి 9వ తేదీ వరకు జరిగే ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం లక్ష్మీ నరసింహం అధికారులను ఆదేశించారు. ఈ పరీక్ష నిర్వహణపై ఆయన గురువారం నగరంలోని కలెక్టరేట్లో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్వో ఎం. లక్ష్మీ నరసింహం మాట్లాడుతూ నగరంలో ఆరు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పరీక్షలకు 1801 మంది అభ్యర్థులు హాజరు కానున్నారన్నారు. ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతాయని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు ఉదయం ఎనిమిదిన్నర గంటలకే చేరుకోవాలని, గ్రేస్ పీరియడ్‌తో కలుపుకొని 9.4 గంటల వరకు మాత్రమే అనుమతి ఇస్తారని అన్నారు. అభ్యర్థులు తమ గుర్తింపు కార్డులతో హాజరు కావాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు.

రాజధాని సభకు భారీగా తరలిరండి : మంత్రి అనిత

ప్రజాశక్తి - గన్నవరం : రాష్ట్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రజలు పెద్దఎత్తున తరలి రావాలని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. మే 2న ప్రధాని పర్యటనను విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై గురువారం విజయవాడ రూరల్ మండలం నిడమానూరు గ్రామంలోని టిడిపి కార్యాలయంలో కూటమి నాయకులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రి అనిత మాట్లాడుతూ 5 లక్షల మందికి పైగా ప్రజల తరలివస్తారని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. గతంలో ప్రధాని మోడీ చేతుల మీదుగా శంకుస్థాపన జరిగిన అమరావతిని తదుపరి అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం పక్కన పెట్టడంతో మరోసారి అమరావతి నిర్మాణ పనులను ప్రారంభించాల్సి వస్తోందన్నారు. ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి సుమారు 20వేల మందికి పైగా ప్రజలు ప్రధాని సభకు హాజరవుతారని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. అమరావతి నిర్మాణం పూర్తయితే రాష్ట్రంలో యువతకు పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు రావడంతోపాటు పారిశ్రామికంగా రాష్ట్రం అభివద్ధి చెందుతుందని అన్నారు. ఇటీవల గుంటూరు జిల్లా సహకార మార్కెటింగ్ చైర్మన్‌గా నియమితులైన వడ్రాణం హరిబాబు నాయుడును మంత్రి అనిత, ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ యార్లగడ్డ వెంకట్రావు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిరుమామిళ్ల సూర్యనారాయణ ప్రసాద్, గొడ్డళ్ల చిన్న రామారావు, దయాల రాజేశ్వరరావు, ఎం.సాయి కళ్యాణి పాల్గొన్నారు.

హరిబాబు నాయుడును సన్మానిస్తున్న మంత్రి అనిత, ఎంఎల్ఎ యార్లగడ్డ వెంకట్రావు

కార్మికుల, కర్షకుల హక్కుల కోసం ఉద్యమం

సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి.నాగేశ్వరరావు

ప్రజాశక్తి - విజయవాడ : 139వ మేడే స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను కార్మికులందరూ ఐక్యంగా తిప్పికొట్టాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి.నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. విజయవాడలో జరిగిన పలు కారర్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అన్నపూర్ణ ముఠా సెంటర్‌లో జరిగిన మేడే కార్యక్రమంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్మికుల, ప్రజల హక్కులను హరించివేస్తూ రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. విజయవాడ జరిగిన కార్యక్రమాల్లో ఇంకా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, కె.శ్రీదేవి, సెంట్రల్, వెస్ట్, ఈస్ట్ సిటీల కార్యదర్శులు భూపతి రమణారావు, బోయి సత్తిబాబు, పుప్పాల కష్ణ, నగర నాయకులు కె.దుర్గారావు, టి.ప్రవీణ్, సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.దుర్గారావు, ఎం.వి.సుధాకర్, ముఠా వర్కర్ యూనియన్ నగర్ ప్రధాన కార్యదర్శి ఎం.సీతారాములు, బ్రహ్మయ్య, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.బాబురావు, బి.గోవిందు, ఎన్.పవన్ కుమార్, షాప్ ఎంప్లాయిస్ నాయకులు వై.సుబ్బారావు, జీ.వెంకటేశ్వరరావు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.హనుమంతు, నాగ బ్రహ్మం, దుర్గావళి, హాకర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు బేవర వెంకటేశ్వరరావు, సి. హెచ్.మురళి, బి.లక్ష్మణరావు, మున్సిపల్ వర్కర్ యూనియన్ నాయకులు టి.ప్రవీణ్, స్టీఫెన్ బాబు, తిరుపతమ్మ, హోటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.వి రమణ, జగదీష్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్లు పంపిణీ చేసిన విఎంసి కమిషనర్

ప్రజాశక్తి - విజయవాడ : నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురువారం మొఘల్రాజపురం తదితర ప్రాంతాల్లో పర్యటించి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఆ ప్రాంతాల్లో గల పెన్షన్‌దారుల ఆధార్ కార్డు పరిశీలించి, ఫేస్ రికగ్నిషన్ సిస్టం (ఎఫ్ ఆర్ ఎస్) ద్వారా చెక్ చేసి, వారికి పెన్షన్ డబ్బులు అందించారు. వారితో మాట్లాడి వాళ్లకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ప్రతినెల పెన్షన్ వస్తుందా లేదా, ఇంటికి వచ్చి ఇస్తున్నారా లేదా, ఎంత డబ్బులు ఇస్తున్నారు లాంటి ప్రశ్నలు వాళ్ళని అడిగి, ప్రతినెలా ఇస్తున్న పెన్షన్ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సాయంత్రం 4 గంటల వరకు విఎంసి పరిధిలోగల సర్కిల్ 1 పరిధిలో 20,281 పెన్షన్‌లకు 18,988, సర్కిల్ 2 పరిధిలో 25,599గాను 23,790, సర్కిల్ 3 పరిధిలో 20,314 గాను 18,738 పెన్షన్లు పంపిణీ చేశారని తెలిపారు. ఈ పర్యటనలో ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల్ కష్ణ నాయక్, విఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

పేదల సామాజిక భద్రతకు భరోసా

జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి

ప్రజాశక్తి - విజయవాడ : పేదలకు ఎన్‌టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత ఏర్పడుతేందపి. పేదల జీవన ప్రమాణాలను పెంచడంతో పాటు, శూన్య పేదరికం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో పనిచేస్తోందని రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్‌ఏ), ఎన్‌టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి అన్నారు ఎన్‌టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా ఆమె గురువారం అధికారులతో కలిసి విజయవాడ తూర్పు నియోజకవర్గం, వార్డు సచివాలయం-82 పరిధిలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందిస్తున్న ప్రక్రియను పరిశీలించారు.యూసీడీ పీవో పి.వెంకట నారాయణ పాల్గొన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులతో కలిసి విజయవాడ అర్బన్ పరిధిలోని రామలింగేశ్వరనగర్‌లో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో 2,28,388 పెన్షన్లకు రూ.98.14 కోట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, యూసీడీ పీవో పి.వెంకట నారాయణ పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌ను పరిశీలించిన విఎంసి కమిషనర్

ప్రజాశక్తి - విజయవాడ : అన్న క్యాంటీన్‌లోకి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం రాత్రి పటమట రైతు బజార్ వద్ద గల అన్న క్యాంటీన్‌ను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజలతో స్వయంగా తానే మాట్లాడి ఆహార నాణ్యత, అన్న క్యాంటీన్లో ఉన్న వసతుల పై ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు..

గ్రంథాలయానికి పుస్తకాలు బహూకరణ

ప్రజాశక్తి - విజయవాడ : బందర్ రోడ్‌లోని ఠాగూర్ స్మారక గ్రంథాలయానికి పలువురు విద్యార్థులు డ్రాయింగ్ పుస్తకాలు, క్రేయాన్‌లు, స్నాక్స్ (బిస్కెట్స్, చాక్లెట్స్)ను బహుకరించారు. ఇవి వేసవిలో చిన్నారులకు నిర్వహిస్తున్న వివిధ రకాల పోటీలకు ఎంతగానో ఉపయోగపడతాయి. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కె.నాగరాజు, కె.రమాదేవి పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ చేసిన ఎంపి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రాణి గారితోటలోని 17వ, 18వ డివిజన్లలో గురువారం జరిగిన ఎన్టీఆర్ భరోసా ఫించన్ పంపిణీ కార్యక్రమంలో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి రూ.4 వేల చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వేముల దుర్గారావు, రాయి రంగమ్మ, తలపాటి ప్రసాద్, సొంగా సంజయ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు మరియు కృష్ణాజిల్లా, ఉయ్యూరు మండలం, ఉయ్యూరు నగర పంచాయితీ ఏరియాలోని స్వాతి టైలర్స్ బజారు, డోర్ నెం. 10-23/1 రు కాపురస్తులు అబ్దుల్ అజీమ్ గారి భార్య సాబిరున్నీసా బేగం అను వారు నాకు ఇచ్చిన సమాచారం మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా-

నా క్లయింట్ తెలియచేయునది ఏమనగా ది. 29-04-2025న తన వద్ద గల దఖలు దస్తావేజు నెం. 102/2001 ఒరిజినల్ దస్తావేజులు ఫోటోస్టాట్ తీయించుకొను నిమిత్తం ఉయ్యూరు నగర పంచాయితీ ఏరియా లోని స్వాతి టైలర్స్ బజారు నుండి కాటూరు రోడ్డులో గల ఫోటోస్టాట్ షాపుకి వెళ్లు చుండగా దారి మధ్యలో సదరు దస్తావేజు ఎక్కడో పోయినది. సదరు దస్తావేజు కొరకు ఎంత వెదికిననూ దొరకలేదు. కావున పై తెల్పిన దస్తావేజు నెం.102/2001రు ఒరిజినల్ దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది నా అడ్రస్సుకు గాని లేక పై తెల్పిన నా క్లయింటు అడ్రస్ కు గాని అందచేయ వలసినది లేదా నా సెల్ నెంబరుకు ఫోన్ చేయవలసినదిగా కోరుచున్నాను.

ఇట్లు
సదర్ల ప్రసాదరావు, న్యాయవాది,
డోర్ నెం.7-318, ఫ్లోరా స్కూలు దగ్గర
ఉయ్యూరు **ఉయ్యూరు - 521 165 కృష్ణాజిల్లా.**
02-05-2025 **సెల్ నెం.94401 83379**

ప్రకటన

నా క్లయింట్ విజయవాడ, శివాలాయం వీధి, సత్యనారాయణపురం, డోర్ నెం. 23/23/114 అను బూరగడ్డ వెంకటరత్నం గారి కుమారుడు బూరగడ్డ శివప్రసాద్ గారు, వయస్సు 71 అనువారు ఈ క్రింద తెలుపబడిన షెడ్యూలు ఆస్తిని కన్నెగంటి సుబ్బారావుగారి భార్యయున్ను వేముల కృష్ణ గారి భార్యయున్ను అయిన వేముల పావని గారు రామవరప్పాడు, విజయవాడ రూరల్, అపర్ణ అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం. ఎఫ్ఎఫ్-17, డోర్ నెం. 5-147, వయస్సు 35 వాస్తవ్యులు అయిన వీరి వద్ద నుండి పై తెలుపబడిన వారు క్రింద తెలుపబడిన షెడ్యూలు ఆస్తిని విక్రయ ఖరారు పొంది, తన పేరున విక్రయ దస్తావేజును రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు సిద్ధంగా వున్నారు. కావున ఎవరికైనను ఏ రకమైన అభ్యంతరాలు, కోర్టు జప్తులు, తనఖాలు, హక్కులు మరియు వివాదములు వున్న యెడల ఈ ప్రకటన తేదీ లగాయతు పదిరోజుల లోపు రిజిస్టరు పోస్టు తిరుగు రశీదు పొంది విధంగా ఈ క్రింది అడ్రస్సుకు తెలియపర్చగలరు. గడువులోపు ఎటువంటి అభ్యంతరాలు రాని యెడల నిర్వివాద ఆస్తి అని భావించి, ఆ క్లయింటు రిజిస్ట్రేషన్ చేయించుకొన గలరు. గడువు దరిమిలా వచ్చు ఎటువంటి అభ్యంతరములు నా క్లయింటును బైండు చేయజాలవు

షెడ్యూలు :- యన్.టి.ఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామపంచాయతీ ఏరియాలో చేరిన గొల్లపూడి గ్రామ సర్వే. రీ.నెం. 91/3, 186/1, 556 ప్లాటు నెం.44ర్లు దాఖలా ఈ రోజున మీరు విక్రయ ఖరారు పరిచిన చ.గ. 106లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్తలమును హద్దులు

తూర్పు : ప్లాటు నెం.43 రు దాఖలా ఆస్తి అ.40-0 లు
దక్షిణం : అ.33.00 వెడల్పు గల రోడ్డు అ. 24-0 లు
పడమర : ప్లాటు నెం. 45 దాఖలా ఆస్తి అ. 40-0 లు
ఉత్తరం : ప్లాటు నెం.40 రు దాఖలా ఆస్తి అ. 24-0లు

వి.రాజేశ్వరి, అడ్వకేటు,
30-18-29, కె.వి.యస్.రోడ్డు,
విజయవాడ **సీతారాంపురం, విజయవాడ.**
ది.1-5-2025 సెల్ : **9296257535.**

IN THE COURT OF THE HON□BLE III ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION), VIJAYAWADA

I.A. no. 712/2020 in O.S. No. 1072/2020

Between :
Nallala Malikarjuna Rao .... Petitioner
And
Jallepalli Sarada & 2 others... Respondents

R2 : Jallepalli Aravind S/o (Late) Jallepalli Appa Rao, R/o Railway Quarters No. 150/H, Near Saibaba Temple, Satyanarayana Puram Railway Colony, Satyanarayana Puram, Vijayawada.

R3 : Jallepalli Raghavendra, S/o (Late) Jallepalli Appa Rao, R/o Railway Quarters No. 150/H, Near Saibaba Temple, Satyanarayana Puram Railway Colony, Satyanarayana Puram, Vijayawada.

పై నెంబరు పిటీషన్ నందు 2వ రెస్పాండెంట్ మరియు 3వ రెస్పాండెంట్ వారి కోర్టు హాజరు నిమిత్తం ది. 13-5-2025 తేదీనాడు వాయిదా అయివున్నది. కావున ది. 13-5-2025 నాడు ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, మీ న్యాయవాది ద్వారా గానీ పై కోర్టు ఎదుట హాజరై పై నెంబరు పిటీషన్ నందు మీ ఆక్షేపనలు తెలుపగలరు. లేనిచో పై పిటీషన్‌ను మీ పరోక్షంగా తీర్మానించబడును.

(బై కోర్టు ఆర్డర్)

వాయిదాతేది : 13-5-2025 **ఇట్లు**
సిహెచ్.శ్రీనివాస్
అడ్వకేట్, ఏలూరు
పశ్చిమగోదావరిజిల్లా.
ఫోన్ : 9290822001.

ప్రకటన

ది మూడవ అదనపు సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) విజయవాడ

I.A. No. 506/2025 in I.A. No. 353/2023 in O.S. No. 1782/2022

బిట్వీన్ :
చింతలపూడి నర్సింహరెడ్డి .... పిటీషనర్/4వ ప్రతివాది
మరియు
వెంకట గణేష్ మరియు ఇతరులు
.... రెస్పాండెంట్ / ప్రతివాదులు
వెంకట భాగ్యలక్ష్మి అంజలి ... రెస్పాండెంట్ / వాది

రెస్పాండెంట్/ 1 మరియు2వ ప్రతివాదులకు నోటీసు అమలు నిమిత్తం కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం విన్నకోట గణేష్, తండ్రి : రాఘవులు, నివాసం: 1-1-6-39, ఫ్లాట్ నెం. సి-33, కుమ్మరపాలెం సెంటర్, లోటస్ అపార్ట్‌మెంట్, భవానీపురం, విజయవాడ మరియు విన్నకోట త్రిమూర్తులు, తండ్రి : రాఘవులు, నివాసం: 1-1-6-39, ఫ్లాట్ నెం. సి-33, కుమ్మరపాలెం సెంటర్, లోటస్ అపార్ట్‌మెంట్, భవానీపురం, విజయవాడ అనువారలకు పరోక్ష పద్ధతిన ఈ ప్రకటన ద్వారా తెలుపునది ఏమనగా, ది. 16-5-2025న ది కోర్టువారి ఎదుట ఉదయం 10-30 గం.లకు ప్రత్యక్షంగా లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనిచో మీ పరోక్షమున విచారణ జరుగునని తెలుపటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

చింతా ఉమామహేశ్వరరెడ్డి,
సెల్ : 9440111704
గవిరెడ్డి లావణ్య
పిటీషనర్ న్యాయవాదులు.

అమరావతికి చట్టబద్ధత దక్కేనా?

మొదటి పేజీ తరువాయి)

హామీ ఇచ్చారు. అయితే రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో కాకుండా పార్లమెంట్లో చట్టం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రధాని మోడీ శుక్రవారం రాజధానికి వస్తున్న నేపథ్యంలో ఆయనతో ఈ మాట చెప్పించాలని రైతులు కోరుతున్నారు. అయితే ప్రధాని ఇందుకు అంగీకరిస్తారా లేదా... ఆయన అమరావతి రైతులకు భరోసా కల్పించేలా చట్టం తెస్తామని హామీ ఇస్తారా లేదా అన్న సందేహాలు రైతుల్లో నెలకొన్నాయి. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రైతుల్లో అభద్రత నెలకొందని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ వ్యాఖ్యానించారు. ప్రధాని సభా వేదికను పరిశీలించిన అనంతరం భూపతిరాజు మాట్లాడుతూ గతంలో ఏ విభజిత రాష్ట్రానికి కూడా ఇలా రాజధాని విషయమై పార్లమెంట్లో చట్టం చేయలేదన్నారు. అవసరమైతే రైతుల కోరిక మేరకు పార్లమెంట్లో చట్టం తెచ్చే యోచన చేస్తామన్నారు. అలాగే రాజధాని అమరావతికి సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికీ మౌలికంగా కొన్ని ప్రాథమిక అంశాలను పట్టించుకోవడం లేదు. రాజధాని అమరావతికి ఇంత వరకు ప్రత్యేకంగా పోస్టల్ శాఖలో పిన్ కోడ్ లేదు. టెలికం శాఖకు సంబంధించి ఎస్‌టిడి, ఐఎస్‌డి కోడ్ లేదు. ఇప్పటికీ మంగళగిరి, గుంటూరుకు చెందిన ఎస్‌టిడి కోడ్లు 08645, 0863 కొనసాగుతున్నాయి. వెలగపూడిలోని సచివాలయం, సిఎం కార్యాలయం,. మంత్రులు కార్యాలయాల్లో ఈ రెండు కోడ్‌లతోనే ల్యాండ్‌ఫోన్లు కొనసాగుతున్నాయి. అలాగే ప్రత్యేక పిన్ కోడ్ కేటాయింపుపై ప్రభుత్వం శ్రద్ధ చూపడంలేదు. రాజధాని ప్రాంతంలో వివిధ పేర్లతో నగరాలు నిర్మిస్తున్నట్టు మాస్టర్ ప్రణాళికలో పేర్కొన్నారు. కానీ రాజధాని అమరావతి ఇప్పటికీ 29 గ్రామ పంచాయతీల పరిధిలోనే ఉంది. దీనిని పట్టణ ప్రాంతంగా, నగరపాలక సంస్థగా మార్చడానికి ఎటువంటి ప్రయత్నమూ చేయడంలేదు. గత ప్రభుత్వం అమరావతి కార్పొరేషన్ చేయాలన్న ప్రతిపాదనలను అప్పట్లో టిడిపి వ్యతిరేకించింది. 2014-2019 మధ్యకాలంలో పలుమార్లు సమీక్షలు చేసిన సిఎం చంద్రబాబు రాజధాని ప్రాంతం పల్లో...పట్టణమో అర్థం కావడం లేదని వ్యాఖ్యలు చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. కానీ రాజధాని నగరాన్ని... నగరపాలక సంస్థగా మారిస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి అనేక నిధులు వచ్చే అవకాశం ఉంది. కానీ ఈ విషయంలో ప్రభుత్వం శ్రద్ధ పెట్టకపోవడం వల్ల గత ఆరేళ్లుగా ఈ ప్రాంతంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు లేకుండాపోయాయి. తుళ్లూరు, తాడేపల్లి, మంగళగిరిలో ఎన్నికలు లేక 15వ ఆర్థిక సంఘం నిధులకు కూడా ఈ ప్రాంతం నోచుకోలేదు. దీంతో స్థానికంగా మౌలిక సదుపాయాలకు రాజధాని గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

IN THE COURT OF THE A.P. CO-OPERATIVE TRIBUNAL AT VIJAYAWADA

M.P. No. 28/2025 in O.P. No. 29/2022

Between :
The Kanaka Mahalakshmi Co-Operative Bank Ltd., Rep. by its chief Executive Officer, Visakhapatnam .... Petitioner
AND
R4 : Lankapalli Dayanand, S/o Not Known, Flat No.4, Canara Towers, Chandramouli puram, Vijayawada-52010
R5 : Lankapalli Saketh, S/o Dayanand, Flat No.4, Canara Towers, Chandramouli puram, Vijayawada-52010
R6 : Lankapalli Sangeetha, D/o Dayanad, Flat No.4, Canara Towers, Chandramouli puram, Vijayawada-52010
.... Respondents

పై నెంబరు గల ఓ.పి.లో పిటీషనరు అయినటువంటి సొసైటీ వారు రెస్పాండెంటు అయినటువంటి మీపై రావలసిన బాకీ నిమిత్తం సదరు పై కోర్టులో ఓ.పి. వేసియున్నారు. సదరు శ్రీ కోర్టువారు ఎన్ని సమన్లు పంపిననూ అందుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు పేపరు పబ్లికేషన్‌కు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున మీరు ది. 12-5-2025 వ తేదీన ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, లేదా ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొన గలరు. లేనిచో పై నెంబరు గల పిటీషన్‌ను మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

వాయిదా : 12-5-2025

M.Parameswara Rao, B.Com, LL.B.,
Advocate,
D.No. 31-15-11, Katurivari Street,
Machavaram Down, Vijayawada-520004.
Cell : 9390606066 .

IN THE COURT OF THE A.P. CO-OPERATIVE TRIBUNAL AT VIJAYAWADA

M.P. No. 29/2025 in O.P. No. 29/2022

Between :
The Kanaka Mahalakshmi Co-Operative Bank Ltd., Rep. by its chief Executive Officer, Visakhapatnam .... Petitioner
AND
R4 : Lankapalli Dayanand, S/o Not Known, Flat No.4, Canara Towers, Chandramouli puram, Vijayawada-52010
R5 : Lankapalli Saketh, S/o Dayanand, Flat No.4, Canara Towers, Chandramouli puram, Vijayawada-52010
R6 : Lankapalli Sangeetha, D/o Dayanad, Flat No.4, Canara Towers, Chandramouli puram, Vijayawada-52010
.... Respondents

పై నెంబరు గల ఓ.పి.లో పిటీషనరు అయినటువంటి సొసైటీ వారు రెస్పాండెంటు అయినటువంటి మీపై రావలసిన బాకీ నిమిత్తం సదరు పై కోర్టులో ఓ.పి. వేసియున్నారు. సదరు శ్రీ కోర్టువారు ఎన్ని సమన్లు పంపిననూ అందుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు పేపరు పబ్లికేషన్‌కు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున మీరు ది. 12-5-2025 వ తేదీన ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, లేదా ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొన గలరు. లేనిచో పై నెంబరు గల పిటీషన్‌ను మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

వాయిదా : 12-5-2025

M.Parameswara Rao, B.Com, LL.B.,
Advocate,
D.No. 31-15-11, Katurivari Street,
Machavaram Down, Vijayawada-520004.
Cell : 9390606066 .

IN THE COURT OF THE A.P. CO-OPERATIVE TRIBUNAL AT VIJAYAWADA

M.P. No. 30/2025 in O.P. No. 29/2022

Between :
The Kanaka Mahalakshmi Co-Operative Bank Ltd., Rep. by its chief Executive Officer, Visakhapatnam .... Petitioner
AND
R4 : Lankapalli Dayanand, S/o Not Known, Flat No.4, Canara Towers, Chandramouli puram, Vijayawada-52010
R5 : Lankapalli Saketh, S/o Dayanand, Flat No.4, Canara Towers, Chandramouli puram, Vijayawada-52010
R6 : Lankapalli Sangeetha, D/o Dayanad, Flat No.4, Canara Towers, Chandramouli puram, Vijayawada-52010
.... Respondents

పై నెంబరు గల ఓ.పి.లో పిటీషనరు అయినటువంటి సొసైటీ వారు రెస్పాండెంటు అయినటువంటి మీపై రావలసిన బాకీ నిమిత్తం సదరు పై కోర్టులో ఓ.పి. వేసియున్నారు. సదరు శ్రీ కోర్టువారు ఎన్ని సమన్లు పంపిననూ అందుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు పేపరు పబ్లికేషన్‌కు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున మీరు ది. 12-5-2025 వ తేదీన ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, లేదా ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొన గలరు. లేనిచో పై నెంబరు గల పిటీషన్‌ను మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

వాయిదా : 12-5-2025

M.Parameswara Rao, B.Com, LL.B.,
Advocate,
D.No. 31-15-11, Katurivari Street,
Machavaram Down, Vijayawada-520004.
Cell : 9390606066 .

అవనిగడ్డలో...

అరుణపతాక రెపరెపలు

మేడే వేడుకలు వాడవాడలా ఘనంగా జరిగాయి. ఆయా చోట్ల కార్యక్రమాల్లో నాయకులు పాల్గొని జెండాలను ఆవిష్కరించారు.

ప్రజాశక్తి-అవనిగడ్డ : స్థానిక లంకమ్మ తల్లి రక్కు ఆటో యూనియన్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ముద్రాపు పోలి నాయుడు, పలువురు ట్రక్ ఆటో కార్మికులు పాల్గొన్నారు. అవనిగడ్డ రాజీవ్ సెంటర్లో ఆటో స్టాండ్ వద్ద ప్రభు రామ్ ఆటో యూని యన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ మేడే జెండాను ఆవిష్కరించి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ యువ నాయకులు మండల వెంకట్రావు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు, అశ్వరావు పాలెం సర్పంచ్ లంకమ్మ ప్రసాద్, డి సి వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్, టిడిపి సీనియర్ నాయకులు పర్చూరు దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో టీటీడీ కల్యాణ మండపం ఎదుట నిర్వహించిన కార్యక్రమంలో మేడే జెండాను టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు, సిఐటియు నాయకులు ఎం పోలినాయుడు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు అన్నపరెడ్డి నాగేశ్వరరావు, యూనియన్ నాయకులు మాదాసు కుమార్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** స్థానిక సిపియం కార్యాలయంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి, సిఐటియు నాయకులు వేసుపోగు యేసయ్య, పి.రజని పాల్గొన్నారు. అలాగే బాబుజీ నగర్‌లో సీనియర్ కార్మికుడు తోట జై దాసు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ సి పి రెడ్డి. బొంతు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పంచవటి కాలనీ. 16వ వార్డు,18 వ వార్డు. బిల్లపాడు జమ్మి చెట్టు సెంటరో జరిగిన కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి రేపాని కొండ, ఆంధ్రప్రదేశ్ వడ్డెర వత్తిదారుల సంఘం గుడివాడ పట్టణ ఉపాధ్యక్షులు బండి శీను, గుంజి నాగబాబు పాల్గొన్నారు.**ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) :** యుటిఎఫ్ కృష్ణాజిల్లా శాఖ ఆధ్వర్యంలో యుటిఎఫ్ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కెఎ.ఉమామహేశ్వరరావు, జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎం డి షౌకత్ హుస్సేన్, బి కనకారావు, గౌరవాధ్యక్షుడు జె లెనిన్ బాబు, జిల్లా కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వరరావు, సిహెచ్ రాజా శ్రీధర్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - పామర్రు :** పామర్రులో 16 చోట్ల మేడే జెండాలు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు ముళ్ళపూడి విల్సన్, మండల పార్టీ కార్యదర్శి ఒడుగు గంగాధర్ ప్రసాద్, సిఐటియు నాయకులు వేము పెదబాబు. సిపిఎం నాయకులు బరిగెల భీమేశ్వరరావు, ఇంటి రాజు పాల్గొన్నారు. అలాగే మేడే అంటే కార్మికులు కర్షకులు గర్వించే రోజు అని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. మేడే ని పురస్కరించుకుని పామర్రు నాలుగు రోడ్ల సెంటర్లో ఆటో స్టాండ్ వద్ద ఆయన ఎర్రజెండాను ఎగురవేశారు. ఆటో యూనియన్ నాయకులు ఆటో కార్మికులు కొడమంచిలి ప్రసాద్, కొలకలూరు బుజ్జిబాబు, పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** గన్నవరం ఆర్టీసీ డిపో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇ యూ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎం. డి ప్రసాద్ , రీజినల్ ప్రెసిడెంట్ జితేంద్ర రత్నాకర్, సి. సి. ఎస్ డెలిగేట్ రంగారావు , డిపో వైస్ ప్రెసిడెంట్ పద్మనాబులు , డిపో అధ్యక్షులు సంజీవ్ , కార్యదర్శి కోటేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి మచిలీపట్నం అర్బన్ :** స్థానిక లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డివిజనల్ కార్యలయం వద్ద యూనియన్ అధ్యక్షులు జె. సుధాకర్ యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి జి. కిషోర్ కుమార్, యూనియన్ నాయకులు జె. సుధాకర్, జి. కిషోర్ కుమార్, డి. వాసు, ఎల్. రాజశేఖర్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి గూడూరు :** గూడూరు మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కే వి గోపాలరావు, ఆటో యూనియన్ నాయకులు రంగస్వామి, కిషోర్, గూడూరు మండలం సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు బట్రాజు చంద్రమ్మ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** బంటుమిల్లిలో పలుచోట్ల ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు జరిగాయి. సిఐటియు మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు గౌరిశెట్టి నాగేశ్వరరావు, కష్ణా జిల్లా బిల్లింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొమ్మలపాటి రవి, ఎలక్ట్రికల్ నాయకులు లంకదాసు అజయ్ గోష్, బొడ్డు నాగరాజు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఘంటసాల (చల్లపల్లి) :** చల్లపల్లి మండల పరిధిలోని కొత్త మాజేరు, లక్ష్మీపురం, చింతలమడ, పుచ్చగడ్డ, నారాయణరావు నగర్, నాదేళ్ల వారి పాలెం, పురిటిగడ్డ, యార్లగడ్డ, వెలువోలు గ్రామాలలో అరుణ పతాకాన్ని ఎగురవేశారు. స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయం వద్ద కలపాల దానయ్య, అమర్ స్తూపము వద్ద యద్దనపూడి మధు, మొత్తం 14 కేంద్రాలలో అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సిఐటియు ఆధ్వర్యంలో మే డే ప్రదర్శన 50 మందితో నిర్వహించి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 5000 మందికి మజ్జిగ పంపిణీ చేశారు. మండల కమిటీ సభ్యులు బళ్ళ వెంకటేశ్వరరావు, కె.బాబురావు, మహమ్మద్ కరీముల్లా, నంద్యాల ప్రభు, కొమ్ముకురి రాజేశ్వరరావు, సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు చల్లపల్లి గంగాభవాని, పాల్గొన్నారు.**ప్రజాశక్తి ఘంటసాల :** కొడాలి సెంటర్‌లో ఆటో యూనియన్ నాయకులు పల్లికొండ శ్రీనివాసరావు సీఐటీయూ అరుణ ప్రతాకాన్ని ఆవిష్కరించారు. సిపిఎం మండల కార్యదర్శి మేడంకి వెంకటేశ్వరావు, జంపాన బాలవీరారాఘవయ్య, యడ్లపల్లి గోవిందరాజులు, పడమట సాగర్, మోర్ల రామాంజనేయులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** కంకిపాడులో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పంచికర్ల రంగారావు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం. హరిబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని ప్రొద్దుటూరులో ఈడా కోటేశ్వరరావు, గొడవర్రు లో వై జోజి, మద్దూరులో పి దుర్గారావు, జగన్నాధపురంలో జాన్ మోజెష్, క్రిస్టియన్‌పేటలో జె రవి, కుందేరులో ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు. అలాగే కంకిపాడు మండల కేంద్రంలో సిఐటియు కార్యాలయం వద్ద సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యురాలు జి కుమారి జెండా ఆవిష్కరించారు. అలాగే యనమలకుదురులో ఒకటో వార్డు సిపిఎం కార్యాలయం వద్ద పెనమలూరు మండల కార్యదర్శి షేక్ కాశీం, అలాగే గ్రామంలోని పలుచోట్ల జరిగిన కార్యక్రమాల్లో సిఐటియు నాయకులు షేక్ మస్తాన్ వలి, సిపిఎం ఒకటో శాఖ కార్యదర్శి షేక్ ఇబ్రహీం, సిపిఎం రెండవ శాఖ కార్యదర్శి మాధవరావు ,సిపిఎం మూడో శాఖ కార్యదర్శి షేక్ బాబు, సిపిఎం పార్టీ మహిళా శాఖ కార్యదర్శి షేక్ వలిబి తదితరులు పాల్గొన్నారు. అలాగే పోరంకి సెంటర్ నుండి తాడిగడప సెంటర్ వరకు ప్రజాసంఘాల నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెనమలూరు మండలం కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, పెనమలూరు మండల సిఐటియు అధ్యక్షురాలు వై లక్ష్మీ ప్రసన్న, సిఐటియు పెనమలూరు మండల నాయకులు ఎస్కే మస్తాన్వలి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వై సరళ, డేవిడ్ రాజు. మధిర ఏడుకొండలు పాల్గొన్నారు. **పెదపారుపూడి :** పెదపారుపూడి మండలం యలమర్రు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఆర్‌సిపి రెడ్డి, పామర్రు మండల కార్యదర్శి ఒడుగు గంగాధర్, యలమర్రు శాఖా కార్యదర్శి పి.కష్ణారావు. దాసరి దానియేలు. యు అనూష, లక్ష్మి పాల్గొన్నారు.

బంటుమిల్లిలో..

గుడివాడలో...

చల్లపల్లిలో..

పామర్రులో...

పెనమలూరులో..

ఉయ్యూరులో...

గూడూరులో...

ఘంటసాల మండలంలో...

ఫ్లైఓవర్ బిడ్జి పనులు పరిశీలిస్తున్న ఎంపి బాలశౌరి

ఫ్లైఓవర్ నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - గుడివాడ : వచ్చే మార్చికల్లా గుడివాడలో ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తిచేస్తామని ఎంపి వల్లభనేని బాలశౌరి అన్నారు. గురువారం పట్టణంలో నూతనంగా నిర్మాణం జరుగుతున్న రైల్వే గేట్లపై ఫ్లైఓవర్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, రాష్ట్ర గిడ్డంగులు సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరావు, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్‌లతో కలసి ఎంపి బాలశౌరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ వల్లభనేని బాలశౌరి విలేకర్లుతో మాట్లాడుతూ సంతప్తికరంగా ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, ఇప్పటివరకు 60 శాతం పైగా నిర్మాణం పూర్తయినట్లు తెలిపారు. గుడివాడలోని రెండు రైల్వే గేట్లపై ఫ్లై ఓవర్ నిర్మాణం చాలా ముఖ్యమైనదని రోజుకు వందకు పైగా గేట్లు పడడంతో ప్రజలు పడే ఇబ్బందులు తనకు తెలుసునన్నారు. ఫ్లై ఓవర్ నిర్మాణానికి ఒకటి రెండు చోట్ల అడ్డంకిగా ఉన్న భూ సేకరణ సమస్యలను అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానన్నారు. ప్రధానంగా రైల్వే గేట్ల వద్ద నిర్మాణాలకు అనుమతుల మంజూరు కూడా త్వరలో పూర్తి కావస్తుందన్నారు. నేషనల్ హైవే ఏఈ శరత్, ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసరావు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఉయ్యూరు గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులు

వేసవి శిక్షణతో విజ్ఞానం

ప్రజాశక్తి-ఉయ్యూరు : గ్రంథాలయాల్లో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిభిరాలను విద్యార్థులు సద్వినియోగం చే సుకుని విజ్ఞానం పెంపొందించుకోవాలని రిసోర్స్ పర్సన్ డి. దైవాజీ అన్నారు.ఉయ్యూరు శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి శిక్షణ శిభిరంలో గురువారం ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్థులకు జనరల్ నాలెడ్జి బోధించారు. అనంతరం విద్యార్థులచే కథలపుస్తకాలు చదివించి వాటిలో నీతిని వివరించారు. గ్రంథాలయ అధికారి బి.రమణి సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మండల కేంద్రమైన గుడ్లవల్లేరు ద్వితీయ శ్రేణి శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాన్ని గురువారం నిర్వహించారు.విద్యార్థులకు ఆకులతో బొమ్మలు, జింక, చాప బొమ్మలు తయారు చేసే విధానాన్ని జిటి దేవి తెలిపారు. జ్ఞాపక శక్తి పెంపొందించే పజిల్స్, బాలనందన చూపుల కథలు చదివి ఆహ్లాదం పొందారని గ్రంథాలయ అధికారులు టి వాణి తెలిపారు.

ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-కోడూరు : రాజధాని అమరావతి పునఃప్రారంభానికి వస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటనను జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ కోడూరు మండల అధ్యక్షులు బండే శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కోడూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో బండే శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు వీర మహిళలు భారీ సంఖ్యలో అమరావతిలో శుక్రవారం జరిగే బహిరంగ సభలో పాల్గొని అమరావతి పునఃప్రారంభం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

15వ డివిజన్‌లో...

61వ డివిజన్‌లో...

ఆహారం పంపిణీ

ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్

మధురానగర్‌లో...

మాచవరంలో...

నున్నలో...

మజ్జిగ పంపిణీ

రాణిగారితోటలో...

వాడవాడలా కార్మికుల పండుగ

విజయవాడ నగర వ్యాప్తంగా అన్ని డివిజన్లలో గురువారం సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి మే 20న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలన్నారు. ముఠా, ఆటో, హాకర్లు, షాపు, హోటల్ తదితర రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయడంలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను కార్మికులందరూ ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

ప్రజాశక్తి-విజయవాడ: మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నగరంలోని మూడు నియోజకవర్గాల పరిధిలో మేడే వేడుకలు జరిగాయి. విజయవాడ సెంట్రల్ సిటీ నుంచి 15 ప్రాంతాల్లో, తూర్పు సిటీలో 18 ప్రాంతాలు, పశ్చిమ సిటీ నుంచి 12 ప్రాంతాల్లో యూనియన్ జెండా ఆవిష్కరణలు జరిగాయి. వెహికల్ డిపోలో జరిగిన కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ మేడే ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంల్లో యూనియన్ నగర అధ్యక్షులు ఎస్.జ్యోతిబాసు, ఆర్గనైజ్ సెక్రెటరీ టి ప్రవీణ్, నాయకులు దొనకొండ వెంకటేశ్వరరావు, నగర కోశాధికారి ది స్టీఫెన్ బాబు, వెహికల్ డిపో ప్రధాన కార్యదర్శి జల సూత్రం నాగరాజు, నాయకులు సేలం దాసు, టీ తిరపతమ్మ, వేల్పూరి సాంబులు, పార్క్ సెక్షన్ నాయకులు టీ చిన్న వెంకట్రావు వాటార్ సెక్షన్ నాయకులు దుర్గారావు, సైదులు, ఉప్పు శీను, డ్రైనేజీ సెక్షన్ నాయకులు బత్తుల శ్రీనివాస్, జయరావు పాల్గొన్నారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో దేవినగర్ సెంటర్, గుణదల సెంటర్, కష్ణ హోటల్ సెంటర్, పాయికాపురం, ముత్యాలంపాడు, బాబురావు మేడ, భాను నగర్ తదితర ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో నాయకులు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి యం.బాబురావు, బి.గోవిందు ఎన్.పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. **మొగల్రాజపురంలో...** మేడే దినోత్సవం మొగలరాజపురంలో అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది. మొత్తం ఐదు ప్రాంతాల్లో అరుణ పతాకాలను ఆవిష్కరించారు. సుమారు 250 మంది వరకు పాల్గొన్నారు. సిపిఎం కార్యాలయం వద్ద వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు అరుణ పతాకాన్ని ఆవిష్కరించి మేడే ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.విజయప్రకాష్ మాట్లాడారు. రావిచెట్టు వద్ద సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు జెండాను ఆవిష్కరించారు. అనంతరం అక్కడి నుండి నిమ్మతోట సెంటరు వరకు ప్రదర్శన జరిగింది. ఐదో డివిజన్ సున్నపు బట్టీల వద్ద కొడాలి గంగాధర్, మసీదు సందు వద్ద నాయకులు స్టాలిన్, సున్నపు బట్టీల సెంటర్ హాకర్స్ దిమ్మె వద్ద దావులూరి శ్రీనివాసరావు అరుణ పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం సీనియర్ నాయకులు మురహరిరావు తదితరులు పాల్గొన్నారు.

గుణదలలో... గుణదలలోని మాచవరం డౌన్లో గుడిసె నాగరాజు స్మారక జెండా దిమ్మె వద్ద ఆశా వర్కర్లు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి జి నటరాజు మాట్లాడుతూ కార్మిక హక్కులను పోరాటాలతోనే సాధించుకోగలమన్నారు. ఈకార్యక్రమంలో ఆశా వర్కర్లు ఎన్ స్వరూప రాణి, రావూరు అమల, కె విజయలక్ష్మి పాల్గొన్నారు. మాచవరం ఆంజనేయస్వామి గుడి సెంటర్లో భవన నిర్మాణ పెయింట్ వర్కర్లు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. మాచవరం కార్మిక నగర్, అంబేద్కర్ వీధి, యారో వారి వీధి, కొలిమి వీధి ప్రాంతాల్లో పెయింట్ వర్కర్లు మేడే జెండాను అంబేద్కర్ పెయింట్ వర్కర్స్ అసోసియేషన్ (సిఐటియు) మేస్త్రి నాగదేశి అశోక్ కుమార్ ఆవిష్కరించారు. కెవిపిఎస్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి జి.నటరాజు, శివ, ఫ్రాన్సిస్, కె.పేతురు తదితరులు పాల్గొన్నారు. గుణదల ఒకటో డివిజన్లో సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.శ్రీదేవి అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో షకీల తదితరులు పాల్గొన్నారు. **మధురానగర్లో...** మధురానగర్ మెయిన్ రోడ్‌లో భవన్ నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కోటేశ్వరరావు పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం నాయకులు కృష్ణమూర్తి, యూనియన్ నాయకులు వెంకటేష్, నారాయణ, అరుణ, దుర్గ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

అన్నపూర్ణ అలీ బేగ్ స్ట్రీట్ వద్ద సభ

సిఐటియు సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో అన్నపూర్ణ థియేటర్ అలీ బేగ్ స్ట్రీట్ వద్ద బహిరంగ సభ జరిగింది. సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో రాష్ట్ర అధ్యక్షుడు ఎ.వి.నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈనెల 20న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.

యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన పలుచోట్ల యూనియన్ పతాకావిష్కరణలు జరిగాయి. గుణదల ట్రైనింగ్ సెంటర్, గుణదల 220 కెవి సబ్ స్టేషన్, మాచవరం సబ్‌స్టేషన్, వాంబే కాలనీ సబ్‌స్టేషన్, గవర్నర్‌పేట సెక్షన్, సబ్ డివిజన్ కార్యాలయం, సర్కిల్ కార్యాలయం, ఆర్‌ఆర్ నగర్ సెక్షన్ కార్యాలయం, భవానీ పురం సెక్షన్ కార్యాలయం వద్ద పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ ఎన్‌టిఆర్ సర్కిల్ రీజనల్ అధ్యక్ష కార్యదర్శులు ఎల్.రాజు, జి.కనకలింగేశ్వరావు, సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఆయా యూనియన్ల నాయకులు ఎస్.విజయరావు, వెంకట ప్రసాద్, కిరణ్, రమేష్, రమణ ప్రసాద్, ప్రసాద్ రెడ్డి, రాజు, భుజంగరావు, వి.వి భాస్కర్, కోటేశ్వరరావు, రాజశేఖర్ రవి, రాజశేఖర్ పాల్గొన్నారు.

విజయవాడ సింగ్‌నగర్ 61 డివిజన్లో ఆరు ప్రాంతాల్లో మేడే కార్యక్రమాలు జరిగాయి. ప్రకాష్ నగర్, భాస్కర్ సెంటర్, పోలమ్మ తల్లి గుడి సెంటర్, దేవినేని గాంధీ పురం, హెచ్ బ్లాక్, పాయకాపురం సెంటర్లలో జరిగిన ఈ కార్యక్రమాల్లో సిపిఎం రాష్ట్ర నాయకులు సిహెచ్.బాబూరావు, సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు, నగర నాయకులు చింతల శ్రీనివాస్, స్థానిక నాయకులు సిహెచ్ అరుణ, జి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు. స్థానిక సింగ్‌నగర్ 62 డివిజన్‌లో మోటూరి హనుమంతరావు కార్యాలయం ఎదురుగా ఉన్న ఏ వన్ టీ స్టాల్ దగ్గర జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర్ నాయకులు చింతల్ శ్రీనివాస్, శాఖా కార్యదర్శి జిల్లా నాగరాజు, నాయకులు ఎస్‌కె బాష తదితరులు పాల్గొన్నారు. స్థానిక రాణిగారితోటలోని గుంటూరు బాపనయ్య భవన్‌లో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. డివిజన్‌లోని 11 ప్రాంతాల్లో జెండావిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. పార్టీ సీనియర్ నాయకులు యన్.హరినారాయణ జెండా ఆవిష్కరించిన అనంతరం మేడే ప్రాధాన్యతను వివరించారు. తూర్పు సిటి కార్యదర్శి వర్గ సభ్యులు టి చంద్ర శేఖర్, నాయకులు వరప్రసాద్, వై కృష్ణ, కోటిరెడ్డి పాల్గొన్నారు. విజయవాడ రాణిగారితోటలోని సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా కార్యాలయం వద్ద సిఐటియు పతాకాన్ని సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి యం.శ్రీనివాస్, విజయవాడ తూర్పు సిటీ నాయకులు టి. చంద్రశేఖర్, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు కళ్యాణి, జ్యోత్స్న, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు పద్మ, శ్యామల మరియు వివిధ రంగాలకు చెందిన కార్మికులు పాల్గొన్నారు. విజయవాడ తూర్పు సిటీ 15వ డివిజన్‌లోని శీలం కోటిలింగం స్మారక గ్రంథాలయంలో సుమారు 2000 మందికి మజ్జిగ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సిఐటియు తూర్పు సిటీ నాయకులు యన్.నాగేశ్వరరావు, స్థానిక నాయకులు జీకే ప్రసాదు, గణేష్, నాగబాబు, శాంతి, ఆశా పద్మిని మల్లేశ్వరరావు పాల్గొన్నారు. 22 డివిజన్లో 13 సెంటర్లలో జెండాలను ఆవిష్కరించారు. స్వర్గపురి రోడ్లో ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆటో యూనియన్ నగర గౌరవ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ దోనేపూడి కాశీనాథ్ జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో బత్తుల చిన్నారావు, కాయల లక్ష్మణరావు, వాజ శ్రీనివాసరావు, తాండవ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహంతి మార్కెట్ వద్ద...

పటమటలో...

మొగల్రాజపురంలో...

సిఐటియు ఆధ్వర్యంలో పటమటలో బహిరంగ సభ

విజయవాడ అర్బన్: 139వ మేడే సందర్భంగా విజయవాడ పటమట మీ సేవా సెంటర్‌లో సిఐటియు ఆధ్వర్యంలో బహిరంగ సభ జరిగింది. ముందుగా పతాకావిష్కరణ జరిగింది. ఈకార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి.నాగేశ్వరరావు, నాయకులు దోనేపూడి కాశీనాథ్ పాల్గొని మాట్లాడుతూ ఎనిమిది గంటల పని పద్ధతిని కార్మికులు పోరాడి సాధించుకున్నారని, ఇప్పుడు ఆ పని పద్ధతికి విఘాతం కలిగించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తూర్పు నగర కార్యదర్శి ఎన్.కోటబాబు, అధ్యక్షులు వి.బి.రాజు, సిఐటియు నగర నాయకులు పి.కష్ణ, ఎన్.నాగేశ్వరరావు, సిహెచ్.ఈశ్వరరావు, బిల్డింగ్ వర్కర్స్ సీనియర్ నాయకులు మస్తాన్, ఏడుకొండలు, యల్లారావు, గురుమూర్తి, రవీంద్ర పాల్గొన్నారు. అయ్యప్ప నగర్ 12వ డివిజన్ మున్సిపల్ కార్మికుల పాయింట్ వద్ద సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు విజయవాడ తూర్పు నగర అధ్యక్షులు వి.బి.రాజు, మరియమ్మ పాల్గొన్నారు.

నున్న, పి.నైనవరంలో....

విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలోని ఐదు సెంటర్లలో సిఐటియు పతాకాలను ఆవిష్కరించారు. పంచాయతీ సెంటర్ వద్ద శివయ్య, బోడపాడు వద్ద పీ వెంకటేశ్వరరెడ్డి, కోటకట్ట సెంటర్ వద్ద కోటేశ్వరరావు, బస్ స్టాప్ సెంటర్ వద్ద కే శ్రీనివాసరెడ్డి జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యురాలు ఎ.కమల, ప్రజాసంఘాల నాయకులు మాతంగి ఆంజనేయులు, గుంటక చిన వెంకటరెడ్డి, జి.వి.రంగారెడ్డి, డా. బి.శివరాం, ప్రభాకర రెడ్డి, సట్టు శ్రీనివాసరావు, సీహెచ్ రాంబాబు, సురేష్, మస్తాన్ పాల్గొన్నారు. ఎన్టీపీసీ పవర్ గ్రిడ్ వద్ద సీఐటీయూ జండాను పవర్ గ్రిడ్ నున్న యూనిట్ డిప్యూటీ జనరల్ మేనేజర్ కేవీఎల్జే చౌదరి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమలో వర్కర్స్ యూనియన్ నాయకులు బెహెరా, శ్రీనివాసరావు, ఆల్ ఇండియా పవర్ గ్రిడ్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు జికెడి వరప్రసాదరావు పాల్గొన్నారు. పి.నైనవరంలో సిపిఎం నాయకులు ఎస్.బుజ్జి పతాకాన్ని ఆవిష్కరించారు. మాతంగి ఆంజనేయులు, సట్టు శ్రీనివాసరావు, సీహెచ్. రాంబాబు, సురేష్, పాల్గొన్నారు.

వన్‌టౌన్: వస్త్రలత షాప్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మేడే కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షులు జి వెంకట్రావు, నగర ఉపాధ్యక్షులు బి సత్యబాబు యూనియన్ కార్యదర్శి బాబు ఖాన్, దుర్గా, నాయకులు వి సాములు పాల్గొన్నారు.

వన్‌టౌన్‌లో...

చందర్లపాడులో...

గంపలగూడెంలో...

జగ్గయ్యపేటలో...

కంచికచర్లలో...

మైలవరంలో...

నందిగామలో...

వత్సవాయిలో...

తిరువూరులో...

విస్సన్నపేటలో...

ఇబ్రహీంపట్నంలో...

జి.కొండూరులో...

రెడ్డిగూడెంలో...

ఊరూవాడ మేడే...

ఎన్‌టిఆర్ జిల్లాలోని పలు మండలాల్లో సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో గురువారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్మికుల, ప్రజల హక్కులను హరించివేస్తూ రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య విభేదాలను సష్టిసూ కార్మిక, కర్షకులు, ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి, కార్పొరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా మోడీ ప్రభుత్వం వ్యవహరించడం దుర్మార్గమన్నారు. మేడే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి మే 20న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి ఇండస్ట్రీయల్ ఏరియా, ఇబ్రహీంపట్నం, కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో, కొండపల్లి స్టేషన్ సెంటర్లో, కొండపల్లి మెయిన్ బజార్ మహాలక్ష్మి అమ్మవారు చెట్టు వద్ద మేడే జెండాను భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో ఎగురువేశారు. ఇబ్రహీంపట్నం ఆటో స్టాండ్ వద్ద, గుంటుపల్లి పంచాయతీ ఆఫీస్ వద్ద, బీపీసీ గ్యాస్ వద్ద, కొండపల్లి హైస్కూల్ కొల్లి ఆదినారాయణ వీధిలో, గుంటుపల్లిలో సిఐటియు ఆధ్వర్యంలో మేడే జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొండపల్లి హెచ్‌పి గ్యాస్ ప్లాంట్ వద్ద సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు డివి కృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి మహేష్, కొల్లి వెంకటేశ్వరావు, ఎస్‌కె బాషా, బేబీ, బాబు నాయక్, గోపికృష్ణ, రాంబాబు రెడ్డి, ఆకుల నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. గుంటుపల్లి వ్యాగన్ వర్క్ షాప్, సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ బ్రాంచ్ ఆధ్వర్యంలో వర్క్ షాపు మెయిన్ ఎంట్రన్స్, వర్క్‌షాపు కాలనీ రింగ్ సెంటర్‌లో ఎర్రజెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి కార్యదర్శి నాగేశ్వరరావు, జోనల్ వర్కింగ్ కమిటీ మెంబెర్ అక్కల శ్రీనివాసరావు, వర్క్ షాప్స్ అసిస్టెంట్ డివిజినల్ సెక్రటరీ కె.రామయ్య, బ్రాంచ్ చైర్మన్ టి సుబ్బారెడ్డి పాల్గొన్నారు. గొల్లపూడి పంచాయతీ కార్యాలయం వద్ద మేడే పతాకాన్ని సీనియర్ నాయకుడు చిరంజీవి ఎగురవేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు విజయవాడ రూరల్ మండలం కార్యదర్శి తాళ్లూరి నరసింహారావు, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సిహెచ్.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. **రెడ్డిగూడెం:** సిపిఎం కార్యాలయం వద్ద మండల కార్యదర్శి తుమ్మల వీరాస్వామి, మెయిన్ సెంటర్‌లో అప్పిరెడ్డి, సిఐటియు జెండాను మండల అధ్యక్షులు కొండపల్లి పరమేశ్వరరావు ఎగురవేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం.మాధవరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు కృష్ణారెడ్డి, బి.మోహనరెడ్డి పాల్గొన్నారు. **మైలవరం:** మైలవరంలో పలుచోట్ల మేడే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మేడే విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమాల్లో సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ సుధాకర్, రావూరి రమేష్ బాబు, ఆశ వర్కర్ యూనియన్ నాయకులు జ్యోతి, యుటిఎఫ్ మండల కార్యదర్శి వాడపల్లి వసంతరావు, యుఈఈయు ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జి అనిల్ కుమార్ పాల్గొన్నారు. **కంచికచర్ల:** స్థానిక ఎల్‌పిజి గ్యాస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. రిక్షా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్థానిక ఎస్ఐ రాజు ప్రారంభించారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏ.పీ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ (అండ్) వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు బెజ్జం భూషణం, హకర్స్ యూనియన్ మార్కెట్ వద్ద ఆమర్లపూడి ఆశీర్వాదం, సిఐటియు కార్యాలయం వద్ద కోట కళ్యాణ్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం సోమేశ్వరరావు, పుల్లమ్మ, గోవిందమ్మ, రోస్ మేరీ, వెంకయ్య, ఆశీర్వాదం, వెంకటేశ్వరరావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. **వీరులపాడు:** దొడ్డదేవరపాడు గ్రామంలో సిపిఎం మండల కమిటీ నాయకులు పల్లికంటి బాబు, వీరులపాడు గ్రామంలో వట్టికొండ పార్థసారథి, దళితిపేటల్లో సిపిఎం మండల కార్యదర్శి చాట్ల రవి జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోట కళ్యాణ్, లాల్ మొహమ్మద్ గౌస్, మంగలపూడి సుందర్రావు, మంగళపల్లి సత్యానందం, షేక్ సుభాని, శాభాషి తదితరులు పాల్గొన్నారు. **జి.కొండూరు :** కట్టుబడిపాలెం హెచ్‌పిసిఎల్ ఆయిల్ డ్రైవర్ యూనియన్ ఏర్పాటు చేసిన సిఐటియు జెండాను సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు డివి కృష్ణ, ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మహేష్, నాయకులు పంది సాంబశివరావు, ప్రసాద్, ఎస్ సుందర్రావు, శేఖర్ పాల్గొన్నారు. **చందర్లపాడు:** సిపిఎం కార్యాలయం వద్ద సీనియర్ నాయకులు కనగాల సీతారావమ్మ, సిఐటియు ఆధ్వర్యంలో చింతలపాడు పిహెచ్‌సి వద్ద సిఐటియు మండల అధ్యక్షులు ఈదర కమల జెండా ఎగురవేశారు. చందర్లపాడు పిహెచ్‌సి ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు వేల్పుల రాణి, కస్తాల మేరీ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమలంఒ సిఐటియు మండల కార్యదర్శి వేల్పుల ఏసోబు మాట్లాడారు. **వత్సవాయి:** సిపిఎం కార్యాలయం సీనియర్ సభ్యులు గంగుల వెంకయ్య, సిఎస్ఐ చర్చి వద్ద బోతపల్లి బిక్షం, వత్సవాయిమ్మ తల్లి గుడి వద్ద కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు, గ్రామ సెంటర్ వద్ద కర్నాటి సూర్య ప్రకాష్ రావు, పోలంపల్లి గ్రామ సెంటర్లో స్థూపాల వద్ద సీనియర్ నాయకులు తమ్మినేని రాంబాబు జెండాలను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని రమేష్, కంచర్ల నాగరాజు, మండేపూడి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. వత్సవాయి గాంధీ బొమ్మ సెంటర్ వద్ద సిఐటియు జెండాను వెంకటేశ్వర్లు, పోలీస్ స్టేషన్ సెంటర్ వద్ద సిఐటియు మండల కార్యదర్శి బి రాము, ప్రభుత్వ హాస్పటల్ నందు ఆశ వర్కర్ యూనియన్ నాయకురాలు గంగిపోగు నాగమల్లేశ్వరి జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు దేవయ్య, ఏసుపోగు వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు. **నందిగామ:** నందిగామ మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కమిషనర్ ఈవీ రమణబాబు జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు మజ్జిగ, కూల్‌డ్రింక్స్ పంపిణీ చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్, కౌలు రైతులు సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సయ్యద్ ఖాసిం, మున్సిపల్ పారిశుధ్య వర్కర్స్ యూనియన్ నాయకులు సలికేటి నరేష్ తదితరులు పాల్గొన్నారు. పాత బైపాస్ రోడ్డు వద్ద ముఠా వర్కర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు ముఠావర్కర్స్ సీనియర్ నాయకులు కర్రీ వెంకటేశ్వరరావు జెండా ఆవిష్కరించారు. అనంతరం కార్మికులకు అల్పాహారం అందజేశారు. మేడే కార్యక్రమాల్లో రవిశేఖర్, హుస్సేన్, మండూరు శ్రీనివాసరావు, ఎవి నారాయణ, ఆశా వర్కర్ సీనియర్ నాయకులు దేవి, నాగమణి, వనజ తదితరులు పాల్గొన్నారు. యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం యుటిఎఫ్ సీనియర్ నాయకులు మోక్షానందం మేడే జెండా ఆవిష్కరించారు. యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మహేశ్వర వెంకటేశ్వరరావు, ఎంవిఎన్ఎస్ బెనర్జీ,రాష్ట్ర కౌన్సిలర్ జే గంగరాజు పాల్గొన్నారు. పెద్దవరం గ్రామంలో సిఐటియు జిల్లా నాయకులు కోట కళ్యాణ్, నాయకులు కటారపు గోపాల్, క్రక్స్ బయెటిక్ కంపెనీ బస్సు డ్రైవర్లు బాస్కర్, జాన్సన్, గిరి తదితరులు మేడే జెండా ఆవిష్కరణ చేశారు. **విస్సన్నపేట:** విస్సన్నపేట మండల తాపీ వర్కర్స్ యూనియన్ నూతన కార్యాలయం మేడే రోజున ప్రారంభించారు. మాజీ శాసనసభ్యులు నల్లగట్ల స్వామిదాస్, తాపీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పిల్లి నరసింహారావు రిబ్బన్ కట్ చేశారు. ముందుగా విస్సన్నపేటలో మేడే వేడుకలలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. స్థానిక సిపిఎం కార్యాలయం వద్ద జెండాను సిపిఎం మండల కార్యదర్శి విస్సంపల్లి నాగరాజు ఎగరవేశారు. విస్సన్నపేట తాపీ వర్కర్ యూనియన్ వద్ద జెండాను ప్రెసిడెంట్ మరి బోయిన అప్పారావు సిఐటియు జెండాను ఆకుల శ్రీనివాసరావు ఎగరవేశారు. గాంధీ బొమ్మ సెంటర్లో యూనియన్ జెండాను గౌరవాధ్యక్షులు గంజనబోయిన రాము ఎగరవేశారు. అనంతరం సభా కార్యక్రమానికి ఆకుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో తాపీ వర్కర్ యూనియన్ జిల్లా కార్యదర్శి అప్పారావు, సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు, మేకల జ్ఞానరత్నం. వైసిపి మండల అధ్యక్షులు ఓలేటి దుర్గారావు, పట్టణ అధ్యక్షులు కుటుంబరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడ్ల.రాంబాబు తదితరులు పాల్గొన్నారు. యూటీఎఫ్ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సూర్యనారాయణ పతాకాన్ని ఆవిష్కరించారు. **తిరువూరు:** సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఎం పతాకాన్ని ఆ పార్టీ సీనియర్ నాయకులు గుళ్లపల్లి వెంకటరత్నం ఎగురవేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. బోసుబొమ్మ సెంటర్లోని పార్టీ పతాకాన్ని సిపిఎం జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు మేకల నాగేంద్ర ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కె.వి.రావు పి.శంకర్రావు, సిపిఎం, సిఐటియు నాయకులు బి.వెంకటేశ్వరరావు, ఏ.రవి, పి.శ్రీనివాసరావు, బి.రమేష్, సిహెచ్ సురేష్, ఎస్ కె.నాగులమీర, జాన్మియా, ఎం.చింతయ్య, సిహెచ్.సత్యనారాయణ, ఎస్వీ.భద్రం తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** పట్టణంలోని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రముఖ న్యాయవాది కాసరగడ్డ నాగేశ్వరరావు ప్రారంభించారు. షేర్ మహమ్మద్ పేట గ్రామంలో సైదిరెడ్డి బజార్లో కోట పుల్లయ్య ఇంటి వద్ద లెమన్ వాటర్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల, పట్టణ కార్యదర్శి ఎస్ నాగమణి, నాయకులు కోటా కృష్ణ, జె వెంకటరావు, దంతాల వెంకటేశ్వర్లు, కాకనబోయిన వెంకటేశ్వర్లు, దంతాల నరేంద్ర, షేక్ గౌస్‌మియా తదితరులు పాల్గొన్నారు. **గంపలగూడెం:** తోటమూలలో ఉన్న సిపిఎం కార్యాలయం వద్ద మండల కార్యదర్శి మద్దిరెడ్డి వెంకటరెడ్డి, పార్థసారథి హక్షటల్ వద్ద మీసాల గోపాలరావు, గాంధీ సెంటర్లో మీసాల గోపికష్ణ, సిఐటియు ఆధ్వర్యంలో చంద్రకళ, ఊటుకూరులో మల్లవరపు కుటుంబరావు తదితరులు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్మిక దినోత్సవ ప్రత్యేకతను వివరించారు.

ఎండ తీవ్రతతో మూగజీవాల రోదన

- తాగునీరు, పశుగ్రాసానికి ఇబ్బందులు

ప్రజాశక్తి - గన్నవరం : గన్నవరం మండలంలో మూగజీవుల బతుకు భారమైంది. పశు గ్రాసం, నీళ్ల కొరత వల్ల ఈరెండు నెలలు గడవడం చాలా కష్టమని పోషకులు చెబుతున్నారు. ఎండలు తీవ్ర రూపం దాల్చడంతో గ్రాసం దొర కడం లేదు. నీటి కొరత వెంటాడుతోంది. బయటకు మేతకు వెళ్లిన పశువులు, జీవాలు ఇంటికి వచ్చే వరకు నీరు లేకపోవడంతో అల్లాడుతున్నాయి. పశుగ్రాసం కొరత లేకుండా చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా ఆచరణలో అది కనిపిచండం లేదు. మేత, నీరు లేకపోవడంతో పశువులు మూగ రోధన చే స్తున్నాయి. మండలంలోని ముస్తాబాద్, కేసరపల్లి, సూరంపల్లి, తెంపల్లి, వీరపనేనిగూడెం, కొండపావు లూరు, గోపవరపుగూడెం, దావాజి గూడెం, బుద్ధవరం, అబ్బంపూడి గ్రామాల్లో 10 వేల గెదెలు, ఎద్దులు, ఆవు లు రెండువేలు, జీవాలు 6 వేల వరకు ఉన్నాయి. రోజూ పొలాల్లోకి మేతకు వెళ్లి తిరిగి వచ్చే సమ యంలో చెరువుల్లో నీరు తాగి ఇళ్లకు చేరతాయి.



ఈఏడాది మార్చిలోనే చెరువులు ఎండిపోయాయి. చెరువుల్లో ఉన్న నీరంతా పంటలకు తరలించడంతో పశువులు తాగడానికి చుక్క లేకుండా పోయిందని పో షకులు చెప్పారు. మే నెలలలో ఎండలు మరింత తీవ్రంగా ఉంటాయని, పొలాల్లో మేత లేకపోవడంతో పాటు నీరు అందుబాటులో లేదని తెలిపారు. ఎండలోపొలాల్లో మేత మేసి వచ్చిన పశువులు, జీవాలకు తాగడానికి నీరులేక పోవడం ఇబ్బంది అవుతుందని వాపోతున్నారు. ఇళ్ల వద్ద నీరు పెట్టాలన్నా పంచా యతీ కుళాయిల్లో తగినంత నీరు రావడం లేదంటున్నారు. మనుషులకే నీరు చాలడం లేదని, పశువుల పరిస్థితి ఏంటనీ ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఇప్పటికైనా గ్రామాల్లో నీటి తొట్టెలు ఏర్పాటు చేసి నీటితో నింపే సదుపాయం కల్పించాలని కోరుతున్నారు.

సత్యసాయి సమితి సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : భగవాన్ శ్రీ సత్య సాయి సేవా సమితి సేవలు ప్రశంసనీయం అని కృష్ణా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష పేర్కొన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయం ఎన్ ఎస్ ఎస్ విభాగం, సత్య సాయి సేవా సమితి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యములో శుక్రవారం విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఎక్కువ మంది విద్యనభ్యసిస్తునందున ఇలాంటి వైద్య శిబిరాలు చాలా ఉపయుక్తంగా ఉంటాయన్నారు. ఎన్ ఎస్ ఎస్ విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎం శ్రావణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సత్య సాయి సేవా సమితి కార్యదర్శి ఆంజనేయులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మచిలీపట్నం శాఖ అధ్యక్షులు డా శివప్రసాద్ లు ప్రసంగించారు. ఆచార్య మారుతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు శేషారెడ్డి పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించడం లేదు

- నాయకుల వద్ద ఉపాధి కార్మికుల ఆవేదన

ప్రజాశక్తి-మొవ్వ : వ్యవసాయ కార్మిక సంఘం అధ్వర్యంలో మొవ్వ గ్రామంలో ఉపాధి హామీ కార్మికులను కలుసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పథకంలో వంద రోజులు పని దినాలు రావటం లేదని, గత సంవత్సరం ఐదు వారాలు మించి పనులు లేవని, పని ప్రదేశంలో మౌలిక సదుపాయాలు కల్పించడం లేదని, అదనపు పనులు గుర్తించడం లేదని, కార్మికులు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులకు తెలిపారు. ఈ సందర్భంగా కార్మికుల ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు మౌలిక సదుపాయాలు, కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి వంద రోజులు పని కల్పించాలని, లేకపోతే నిరుద్యోగ భతి చెల్లించాలని, ప్రమాద బీమా సౌకర్యం ప్రభుత్వమే కల్పించాలని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు సి హెచ్ సుబ్రమణ్యం, మేట్లు శీలం బాబురావు, స్వరూప,రాజు కోటేశ్వరావు ,తదితరులు పాల్గొన్నారు.

శీలం నారాయణరావుకు సమస్యలు తెలుపుతున్న కార్మికులు

ద్విచక్రవాహనం అందజేత

ప్రజాశక్తి-కంకిపాడు : మేడే సందర్భంగా కంకిపాడు మండలం సిపిఎం కార్యాలయ అవసరాలకు వినియోగించుకొనుటకు ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనాన్ని సిపిఎం కష్ణాజిల్లా కార్యదర్శి వై నరసింహ రావుకు పార్టీ సీనియర్ నాయకులు వేమూరి నాగేశ్వరరావు ద్విచక్రవానాన్ని గురువారం అందించారు. అలాగే మేడేని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ప్రజాశక్తి దినపత్రికకు విరాళంగా ఐదువేల రూపాయలను కూడా వై నరసింహారావుకు అందించారు.

వేసవి క్రీడా శిక్షణా శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి - గుడివాడ : విద్యార్థులు చదువుపై శ్రద్ధతో పాటు క్రీడలపై ఆసక్తిని పెంపొందించుకుని స్టేడియం ఆధ్వర్యంలో నడుస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగపరచుకోవాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గురువారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియం ఆవరణలో స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభమైన వేసవి శిక్షణా శిబిరాన్ని ఆయన సతీమణి సుఖధతో కలసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ జీవితాన్ని ఆనందంగా గడపడంలో క్రీడలు కూడా దోహదం చేస్తాయన్నారు. అన్న ఎన్టీఆర్ గుడివాడలో స్థాపించిన స్టేడియం ప్రతి ఒక్కరికి ఆహ్లాదాన్ని పంచుతుందనీ, ఇదే స్టేడియంలో నేను చిన్నప్పుడు ఆటలు ఆడేవాడినన్నారు. మహనీయుడు ఎన్టీఆర్ మంచి సంకల్పంతో స్థాపించిన స్టేడియాన్ని గుడివాడలోని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, సమ్మర్ కోచింగ్ క్యాంపులో 14 అంశాలలో శిక్షణను నెలరోజుల పాటు జరిగే సమ్మర్ కోచింగ్ క్యాంపులో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని ప్రావీణ్యం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేడియం కమిటీ ఉపాధ్యక్షులు యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్‌లు, కమిటీ సభ్యులు డాక్టర్ పొట్లూరు వంశీకష్ణ, పిన్నమనేని వెంకటరామయ్య, దొప్పలపూడి రవికుమార్ పాల్గొన్నారు.

క్రీడాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల

పచ్చదనంపై గొడ్డలి వేటు

ప్రజాశక్తి-మోపిదేవి : రహదారుల వెంబడి నాటిన పచ్చని చెట్లు అర్ధరాత్రి సమయంలో నరికి వేసిన సంఘటనపై శివరాంపురం గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రహదారి పక్కన ఎండ వేడిమి నుంచి రక్షణగా ఉన్న పచ్చని చెట్లు నరికి వేయడంపై నిండు వేసవిలో ఇదేమి దుశ్చర్య అని బాటసారులు వాపోతున్నారు. మోపిదేవి మండలంలోని పెదప్రోలు పంచాయతీ శివారు శివరామపురం వద్ద తొమ్మిదవ నెంబరు బ్రాంచ్ కాలువ సమీపాన రహదారి వెంబడి స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తలు నాటిన పచ్చని చెట్లను గడచిన మూడు సంవత్సరాలుగా కొమ్మలు నరుకుతూ వచ్చిన వ్యక్తులు ఈ ఏడాది నిండు వేసవిలో నిప్పులు చేరుగుతున్న మండుటెండల సమయంలో చెట్లను మొదలుకల్లా నరికి వేయడంపై బాటసారలు, గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పచ్చని చెట్లు నరికిన వ్యక్తులపై సంబంధిత శాఖ అధికారులు వాల్టా చట్టం ప్రకారం కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

చెట్లు నరికివేసిన దృశ్యం

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-మోపిదేవి :మోపిదేవి గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి నిత్యాన్నదానానికి హైదరాబాద్ వాస్తవ్యులు ఇ.చంద్ర శేఖర్ గౌడ్, తనూజ దంపతులు 1,05,000 రూపాయలు చెక్ ద్వారా అన్నదానం ఇంచార్జ్ తిమ్మన రామకృష్ణకి అందజేశారు. దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే సుబ్రహ్మ ణ్యేశ్వరస్వామి వారిని గురువారం బీసీ వెల్ఫేర్ కమిషనర్ రామ సత్యనారాయణ దర్శించు కున్నారు.

చలివేంద్రం ప్రారంభిస్తున్న వెంకట్రావు

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరంలో రెడ్ వాలంటీర్స్, సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆర్థిక విశ్లేషకులు గన్నె వెంకట్రావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం మదావహం అన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో సుందరయ్య రెడ్ వాలంటీర్లు ముందుండి పనిచేయటం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కళ్ళం వెంకటేశ్వరరావు, మల్లంపల్లి ఆంజనేయులు, అనుమోలు వెంకటేశ్వరరావు, మీరా ఖాన్, బ్రహ్మచారి పాల్గొన్నారు.

బండి రామకృష్ణకు అభినందనలు

ప్రజాశక్తి మచిలీపట్నం అర్బన్ : కృష్ణాజిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఛైర్మన్‌గా నియమితులైన మచిలీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ బండి రామకృష్ణను రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణరావు గురువారం సత్కరించి,అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణాజిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఛైర్మన్ గా రైతులకు సేవ చేసే చక్కటి అవకాశాన్ని కూటమి ప్రభుత్వం బండి రామకష్ణ కు కల్పించడంహర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, జనసేన పార్టీ మచిలీపట్నం నగర అధ్యక్షుడు గడ్డంరాజు, నాయకులు పాల్గొన్నారు

క్షిపణి పరీక్షా కేంద్రంతో ఉద్యోగావకాశాలు : బొబ్బా గోవర్ధన్

ప్రజాశక్తి-అవనిగడ్డ : డిఆర్డిఓ ఆధ్వర్యంలో నాగాలంక మండలం గొల్లలమోదలో నిర్మించనున్న క్షిపణి పరీక్షా కేంద్రం దివిసీమను నవ్యాంధ్రప్రదేశ్‌కు తలమానికంగా నిలబెట్టే ప్రాజెక్టు అని ఎన్నారై, పారిశ్రామికవేత్త టిడిపి నాయకులు బొబ్బా అన్నారు. గురువారం అవనిగడ్డలో పార్టీ కార్యాలయం వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ డిఆర్డిఓ క్షిపణి పరీక్షా కేంద్రం ద్వారా స్థానికంగా యువతకు ఉద్యోగ స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, రాబోయే ఐదేళ్లలో దాదాపు 26 వేలకోట్ల రూపాయల మేర పెట్టుబడులు రావడంతో పాటు పలు అనుబంధం పరిశ్రమలకు అవకాశాలు మెరుగుపడతాయి అన్నారు. క్షిపణి పరీక్షా కేంద్రం ఈ ప్రాంతానికి వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిసిన వెంటనే 2014 నుంచి నవ్యాంధ్ర తొలి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు డిఆర్డిఓ అధికారులతో కేంద్రంతోను పలుమార్లు మాట్లాడి వారికి కావలసిన భూమిని డీనోటిఫై చేయించి ఇవ్వడమే కాక అన్ని అనుమతులు వచ్చేందుకు కషి చేశారని తెలిపారు. 2017 లోనే 381 ఎకరాల భూమిని కేటాయించడంతోపాటు పనులు మొదలు పెట్టించారని 2019 నాటికి తొలిదశ పనులు కూడా పూర్తి చేయించిన ఘనత చంద్రబాబు నాయుడుదేనని అన్నారు.

స్పోర్ట్స్ సిటీలో చెస్ అకాడమీ ఏర్పాటుకు కృషి

ఎంపి కేశినేని శివనాథ్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: అమరాతి స్పోర్ట్స్ సిటీలో చెస్ అకాడమీ స్థాపించేందుకు కృషి చేస్తానని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. ఆస్ట్రేలియాలో ఏప్రిల్ 23 వ తేదీ నుంచి 27 వరకు నిర్వహించిన సిడ్నీ ఇంటర్నేషనల్ చెస్ ఛాలెంజస్ టోర్నమెంట్‌లో విజయం సాధించిన ఉమెన్ ఫైడ్ మాస్టర్ పొట్లూరి సుప్రీతను గురువారం శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. గురునానక్ కాలనీలోని ఎంపి కార్యాలయంలో ముస్తాబాద స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషనల్ అకాడమీ చెస్ కోచ్ వి.ఆర్.బొబ్బ ఆధ్వర్యంలో పొట్లూరి సుప్రీత ఎంపి కేశినేని శివనాథ్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ అతి త్వరలోనే చెస్ క్రీడాకారులతో మాట్లాడి వారికి కావాల్సిన వనరులు సమకూరుస్తామన్నారు. కోచ్ వి.ఆర్.బొబ్బ మాట్లాడుతూ ముస్తాబాద స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషనల్ అకాడమీకి చెందిన పొట్లూరి సుప్రీత సిడ్నీలో జరిగిన సిడ్నీ చాలెంజస్ చెస్ టోర్నమెంట్ లో మొత్తంగా తొమ్మిది ఆటల్లో ఏడు గెలిచి, ఒకటి డ్రా చేసి విజేతగా నిలిచి బంగారు పతకం సాధించటంతో పాటు వెయ్యి డాలర్లు సాధించుకుందన్నారు. అలాగే చెస్ క్రీడలో అత్యంత ముఖ్యమైన ఫిడే రేటింగ్స్ 49.80 కైవసం చేసుకుని, తను ప్రస్తుతం 1949 పాయింట్స్‌కి చేరుకున్నట్లు తెలిపారు. అలాగే ఎన్టీఆర్, కృష్ణాజిల్లా చెస్ అండర్ -11, 13 బాయ్స్ విజేతలైన ఉప్పలపాటి హర్షిత సాయి, కె.శౌర్యలకు అభినందనలు తెలిపి ఎంపి కేశినేని శివనాథ్ బహుమతులు అందజేశారు. చిన్నారులు హీరోశేషసాయి కొమ్మినేని, ఈషా శేషసాయి కొమ్మినేని నగదు బహుమతి అందజేయటం జరిగింది. చెస్‌లో బాగా రాణిస్తూ పదవ తరగతిలో 566 మార్కులు సాధించిన భానుశ్రీ చెన్నూరికి రూ.5,660 నగదు అందజేశారు.

ప్రజా కళాకారుడు శివరామకృష్ణకు నివాళి

ప్రజాశక్తి-తిరువూరు: ఇళ్ల స్థలాల ఉద్యమ నేత, ప్రజా కళాకారుడు దమ్మాలపాటి శివరామకృష్ణ ప్రథమ వర్ధంతి సభ తిరువూరు సుందరయ్య కాలనీలోని ఆయన నివాసంలో

గురువారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సిపిఎం సుందర య్య కాలనీ శాఖ సభ్యుడైన శివరామకృష్ణ గతేడాది గుండెపోటుతో మరణించారని, ఆయన నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ పార్టీ ఉద్యమానికి సహాయ సహకారాలు అందిస్తూ ఉండేవారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల నాగేంద్రప్రసాద్ అన్నారు. ఆయనతోపాటు భార్య శివనాగేంద్రమ్మ కూడా పార్టీ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనే విధంగా చేశారని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు కూడా పార్టీ పట్ల విధేయులుగా ఉండే విధంగా తీర్చిదిద్దారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు పంతంగి శ్రీనివాసరావు, ఎస్కే. ఖద్దం, బి.వెంకటేశ్వరరావు, ఏ.రవి, సిహెచ్.సత్యనారాయణ, సుందరయ్య కాలనీ శాఖ కార్యదర్శి మోటూరు చింతయ్య, సభ్యులు మాతంగి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

నారాయణరెడ్డికి అంతిమ వీడ్కోలు

ప్రజాశక్తి-గంపలగూడెం: సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కమిటీ సభ్యులు గువ్వల సీతారామిరెడ్డి తండ్రి నారాయణరెడ్డి బుధవారం రాత్రి మరణించారు. గురువారం నారాయణరెడ్డి కొత్తపల్లి గ్రామంలో అంతిమ వీడ్కోలు పలికారు. అంతిమయాత్రలో జిల్లా నాయకులు సానికొమ్ము నాగేశ్వరరెడ్డి, మండల కార్యదర్శి మద్దిరెడ్డి వెంకటరెడ్డి, మండల కమిటీ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు గద్దల ఆదాం తదితరులు పాల్గొని నివాళులర్పించారు. రాష్ట్ర కమిటీ సభ్యులు బిఆర్ తులసీరావు ఫోన్ ద్వారా నారాయణరెడ్డి కుమారుడు సీతారామిరెడ్డిని పరామర్శించారు. వివిధ గ్రామాల నుండి టిడిపి, వైసిపి నాయకులు, రైతులు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

కౌలు రైతు సంఘం సంతాపం

నారాయణరెడ్డి మృతికి ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.

ఉపాధి పనుల పరిశీలన

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల మండలం పేరకలపాడు గ్రామంలో ఉపాధి పనులను ఎంపీడీవో లక్ష్మీ కుమారి పరిశీలించారు. కూలీల మాస్టర్లు, పనితీరును పరిశీలించారు. వంద రోజుల పని దినాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో సామాజిక పెన్షన్లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

బాలిక చికిత్సకు సాయం

ప్రజాశక్తి-తిరువూరు: అనారోగ్యంతో బాధపడుతున్న బాలిక చికిత్స కోసం ప్రభుత్వం నుండి వచ్చిన అనుమతి లెటర్‌ను విజయవాడలో ఎంపీ కేశినేని చిన్ని గురువారం తన కార్యాలయంలో ఆమె తండ్రికి అందజేశారు. తిరువూరు నగర పంచాయతీ ఐదవ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేముల ఏడు కొండలు కుమార్తె వేముల హేమలత అనారోగ్యంతో బాధపడుతుంది. కుమార్తె చికిత్సకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఏడుకొండలకు ఎంపి ధైర్యం చెప్పి చికిత్స కోసం ప్రభుత్వం నుండి రూ.మూడు లక్షల రూపాయల సిఎంఆర్‌ఎఫ్ ఎల్‌ఓసి ఇప్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ విజయవాడ పార్లమెంటు అధ్య క్షులు నెట్టెం రఘురాం, మాదల హరిచరణ్ (కిట్టు) మల్లెల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నెట్టెం రఘురాంకు అభినందన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్‌గా నియమితులైన మాజీమంత్రి, ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురాంను సీనియర్ టిడిపి నాయకులు షేక్ సైదా సాహెబ్ ఆధ్వర్యంలో నాయకులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్ర బందం పున్న వెంకటేశ్వర్లు, కిషోర్ బాబు అన్నేపాగ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు కోదండరామయ్య ఆదర్శం



ప్రజాశక్తి-వీరులపాడు: ఉపాధ్యాయ వృత్తి ధర్మాన్ని క్రమశిక్షణ, నిబద్ధతతో నిర్వహించిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు చావా కోదండరామయ్య (బిఎస్‌సి మాస్టారు) నేటి తరం ఉపాధ్యాయులకు ఆదర్శనీయులని పలువురు వక్తలు పేర్కొన్నారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు చావా కోదండరామయ్య సంస్మరణ సభ గురువారం వీరులపాడులో విజయవాడ మాజీ కార్పొరేటర్, సినీ నిర్మాత చావ సుధారాణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వీరులపాడు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకుని అదే పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించారని కొనియాడారు. అనంతరం చావ సుధారాణి తాత చావ సాంబయ్య రచించిన శ్రమశక్తి, విజ్ఞాన వెలుగులు పుస్తకాలను రిటైర్డ్ లైబ్రరియన్ కమలమ్మ, మాజీ ఎంపీపీ పాటిబండ్ల జైపాల్, మాజీ సర్పంచ్ వట్టికొండ చంద్రమోహన్, వట్టికొండ పార్థసారథి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రకాష్‌రావు, ఎక్సైజ్ శాఖ విశ్రాంత అసిస్టెంట్ సూపరింటెండెంట్ సత్యనారాయణ, ఆలూరి దుర్గయ్య, చావ కోటేశ్వరరావు, వాసిరెడ్డి కిషోర్, వాసిరెడ్డి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని 13, 15వ వార్డుల్లో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) గురువారం పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్, కౌన్సిలర్లు ఇర్రి నరసింహారావు, కన్నెబోయిన రామలక్ష్మి, గింజుపల్లి వెంకట్రావు, గొట్టె నాగరాజు పాల్గొన్నారు.

పిల్లలమర్రి విగ్రహానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట ప్రథమ శాసనసభ్యులు, అసెంబ్లీలో ఆనాటి ప్రతిపక్ష నాయకులు పిల్లలమర్రి వెంకటేశ్వర్లు విగ్రహ శంకుస్థాపన పట్టణంలోని కోదాడ రోడ్డు లోని డిపో సెంటర్‌లో గురువారం ఎంఎల్ఏ శ్రీరామ్ తాతయ్య శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

యువకుడిపై కేసు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: దళిత మహిళను మోసం చేసి గర్భవతిని చేసిన యువకుడిపై కేసు నమోదు చేసినట్లు జగ్గయ్యపేట ఎస్సై జి రాజు తెలిపారు. తొర్రగుంటపాలెం చెందిన మహిళకు ఆరేళ్ల క్రితం వివాహమై భర్తతో విభేదాలు రావడంతో కొంతకాలంగా తల్లి వద్దఉంటుంది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన చింతల నరేంద్ర ఆమెను గర్భవతిని చేసాడు. పెళ్లి చేసుకోమంటే అంగీకరించకపోవడంతో తనను మోసం చేశాడంటూ జగ్గయ్యపేట పోలీసులను ఆశ్రయించింది. నందిగామ ఏసిపి తిలక్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ధనంబోడు బౌద్ధ స్తూపం పరిశీలన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేటను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి అవకాశాలు ఉన్నాయని పురావస్తు పరిశోధకులు, ప్లీచ్ ఇండియా సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య, జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురాం సూచనలు మేరకు ఆయన గురువారం ధనంబోడు బౌద్ధ స్తూపాన్ని, ఆరామాన్ని సందర్శించారు. రెండు వేల సంవత్సరాల నాటి బౌద్ధ క్షేత్రానికి రవాణా పర్యాటక, సౌకర్యాలు కల్పించడానికి తగు ప్రణాళికను సిద్ధం చేయటంలో తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఆయన వెంట మీసాల బాలాజీ రావు, సుంకర సాంబశివరావు, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

176 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జయప్రద ఫౌండేషన్ ఛైర్మన్ తొండపు దశరథ జనార్దన్ ఆధ్వర్యంలో మండలంలోని మల్కాపురం గ్రామంలో గురువారం ఉచిత నేత్ర, జనరల్ మెడిసిన్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శంకర్ నేత్రాలయం విజయవాడ డాక్టర్లు, కృష్ణ చైతన్య హాస్పిటల్ వారు సంయుక్తంగా 176 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జయప్రద ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్ట వెంకట నరసింహారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముల్లంగి రామకృష్ణారెడ్డి, గుత్తా నాగేశ్వరరావు, గనపనేని పిచ్చయ్య చౌదరి, సర్పంచ్ అంబోజీ జాను, గంగవరపు వెంకటేశ్వరరావు, కళ్యాణం భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-మైలవరం: మేడే సందర్భంగా మండలంలోని వెల్వడం లకిరెడ్డి పాపులమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987 నుండి 92 వరకు ఆరు నుండి పదవ తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థుల సంఘం సహకారంతో వెల్వడం మెయిన్ సెంటర్‌లో నిర్వహిస్తున్న చలివేంద్రం వద్ద గురువారం మజ్జిగ పంపిణీ చేశారు. సుమారు వెయ్యి మందికి పైగా మజ్జిగ పంపిణీ చేసినట్లు పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు గూడూరు నాగిరెడ్డి తెలిపారు. కుడుముల తిమ్మారెడ్డి జ్ఞాపకార్థం కుడుముల అనిల్‌కుమార్‌రెడ్డి సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో పి.గోపాల్ పాల్గొన్నారు.

మాతృభాషను మరువొద్దు

ప్రజాశక్తి-మైలవరం: మాతృభాష తెలుగును ఎప్పటికీ మరువరాదని రిటైర్డ్ తెలుగు ఉపాధ్యాయులు టి.వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా గురువారం విద్యార్థులకు తెలుగు భాష ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశభాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయలు అన్నారని అంతటి ప్రాముఖ్యత తెలుగు భాషకు ఉందని వివరించారు.

శానిటేషన్ కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-విస్సన్నపేట: తెల్లదేవరపల్లి పిహెచ్‌సి పరిధిలోని విస్సన్నపేట చుట్టుపక్కల ప్రాంతాల్లో బోధ వ్యాధిగ్రస్తులకు శానిటేషన్ కిట్లు సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస రావు, సాదుపాటి కోటేశ్వరరావు, సబ్ యూనిట్ అధికారి షేక్ బాబావలి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: లారీ డ్రైవర్ బల్లా హరీష్ కుటుంబానికి సత్యదేవ ట్రాన్స్‌పోర్ట్ యజమాని మాగంటి పూర్ణ 60 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మూలపాడుకు చెందిన హరీష్ సత్యదేవ ట్రాన్స్‌పోర్ట్‌లో లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. హరీష్ ఆకస్మికంగా మృతిచెందడంతో ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు.

3, 4 తేదీల్లో రాష్ట్రస్థాయి చెస్ టోర్నీ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఈ నెల 3, 4 తేదీల్లో కానూరులోని స్కాట్ స్మైన్ స్కూల్లో రాష్ట్రస్థాయి చెస్ టోర్నమెంట్ జరుగుతుందని స్కూల్ ప్రిన్సిపాల్ చలసాని ప్రతిమ తెలిపారు. కానూరులోని స్కూల్ ప్రాంగణం నందు గురువారం పోటీలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ శివ , ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, కృష్ణాజిల్లా చెస్ అసోసియేషన్ సెక్రటరీ ఎన్ఎం ఫణి కుమార్, టోర్నమెంట్ డైరెక్టర్ రేణుక పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ చలసాని ప్రతిమ మాట్లాడుతూ ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ లో జరిగే మొట్టమొదటి ఆఫీషియల్ స్టేట్ చెస్ టోర్నమెంట్ తమ స్కూల్లో నిర్వహించటం చాలా ఆనందంగా ఉందన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు ఓీకల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గాని లేదా క్రింది నెంబర్‌కు గాని సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.

వాడవాడలా మేడే

బందరులో జెండా ఆవిష్కరిస్తున్న వై.నరసింహారావు, తదితరులు

ప్రపంచ కార్మిక హక్కుల పరిరక్షణ దినం, కార్మికులకు పండగ రోజు మేడే వేడుకలు గురువారం కృష్ణాజిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయా చోట్ల జెండాలను ఎగురువేసి మే డే విశిష్టితతను కార్మికులకు తెలియజేశారు.

ప్రజాశక్తి మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నంలో ఘనంగా జరిగాయి. సిపిఎం అనుబంధ ప్రజా సంఘల నాయకులు వందలాది కార్మికులతో మచిలీపట్నం కోనేరు సెంటర్ నుంచి నవకళ సెంటర్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ర్యాలీనీ ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై నరసింహారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరావు, సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ జయ రావు తదితరులు సిఐటియు అధ్యక్షులు బూర సుబ్రహ్మణ్యం అధ్యక్షతన ప్రసంగించారు. మే 20న దేశవ్యాప్త సమ్మె ని కార్మిక వర్గం జయప్రదం చేయాలని కార్మిక హక్కులను పోరాటాల ద్వారా ఐక్యంగా సాధించుకోవాలని పిలుపునిచ్చారు. బుట్టాయిపేట కామ్రేడ్ కే మధుసూదన్ రావు శ్రామిక భవన్ వద్ద సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై నరసింహారావు ఎర్ర జెండా ఎగరవేశారు. ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రమాదేవి సిఐటియు జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వై నరసింహారావు మాట్లాడుతూ ఎందరో కార్మికుల ప్రాణాలు బలిదానం చేసి సాధించుకున్న హక్కులు నేడు కార్పొరేట్ శక్తులకు ఊడిగించేసి ప్రభుత్వాల బలవంతపు చట్టాల అమలుతో ఆ హక్కులను కాలరాయాలనీ చూస్తున్నాయని పేర్కొన్నారు. కార్మికుల ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. దేశంలోని కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా మే 20వ తేదీన చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

అలాగే మచిలీపట్నం టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 16వ డివిజన్ ఐదు రోడ్డుల సెంటర్ లోను, నవచైతన్య మచిలీపట్నం ఆటో ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు. రెండు యూనియన్ల గౌరవ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ తోపాటు మచిలీపట్నం టౌన్ ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ రావు, ఎల్ఐసి విశ్రాంత డెవలప్మెంట్ ఆఫీసర్ పేర్ని సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి :** మోపిదేవిలో నిర్వహించిన కార్యక్రమంలో మండల సిఐటియు కార్యదర్శి సిరివెళ్ల రాజశేఖర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఎర్రజెండా ఆవిష్కరించారు. గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది కాంట్రాక్ట్ కార్మికులు మేడే వేడుకల్లో పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** సిఐటియు ఆధ్వర్యంలో గన్నవరం మండలంలోని పలు గ్రామాల్లో కార్మికులు జెండా ఆవిష్కరణలు జరిపారు. గన్నవరం ముఠా వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద వెంకటేశ్వరరావు జెండా ఆవిష్కరణ చేశారు. అదేవిధంగా సిపిఎం ఆధ్వర్యంలో గన్నవరం, బుద్ధవరం, ముస్తాబాద్, దావాజీ గూడెం, సూరంపల్లి గ్రామాల్లో జెండా ఆవిష్కరణలు చేశారు. గన్నవరంలో సుందరయ్య విగ్రహానికి గన్నే వెంక ట్రావు, అనుమోలు వెంకటేశ్వరరావు పూలమాలలు వేశారు. **ప్రజాశక్తి, గుడ్లవల్లేరు :** స్థానిక వైయస్సార్ బ్రిడ్జి వద్ద మండలం సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా శ్రామిక మహిళ కన్వీనర్ ధనశ్రీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అంగన్వాడి, ఆశా, పంచాయితీ, బిల్డింగ్ వర్కర్స్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో ఓం జీసస్ అల్లా ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కామదేను ఆటోమొబైల్స్ కొల్లిపర పార్థసారథి అనసూయ ల సహకారంతో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర సభ్యులు మద్దాల జగన్, మండల ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గోట్రు కోటేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మొవ్వ :** మొవ్వ మండలం పెదపూడి, మొవ్వ, కాజా గ్రామాల్లో సిఐటియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు, మండల సిఐటియు నాయకులు ఏనుగు శ్రీనివాసరావు (కొండ),సిహెచ్ సుబ్రహ్మణ్యం. కొడాలి శ్రీనివాసరావు. బిల్డింగ్ కార్మికులు దగాని ఆంజనే యులు చిగురుపల్లి శ్రీహరి, కె జగన్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** ఉయ్యూరు శ్రామిక భవనం నుండి ప్రధాన కూడలి వరకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం శ్రామిక భవనం ఎదురుగా మర్రెడ్డి శ్రీరాములు జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు చేశారు. వేసవిలో దాహార్తిని తీర్చేందుకు మర్రెడ్డి శ్రీరాములు పేరున కుమారులు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోడే సాంబశివరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జిల్లా నాయకులు కే.శివ నాగేంద్రం, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి పవన్ కుమార్ సిఐటియు జిల్లా నాయకులు బి రాజేష్, ఐద్వా జిల్లా నాయకులు బి కీర్తి, సీనియర్ కామ్రేడ్స్ రత్నం భాస్కరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** పమిడిముముక్కల వీరంకికిలాకు వద్ద జరిగిన కార్యక్రమంలో జిల్లా ఐద్వా ఉపాధ్యక్షురాలు బొల్లా వేణు కుమారి, సిఐటియు డివిజన్ కార్యదర్శి కోసూరు నాగేంద్రం జలావుద్దీన్ ఖాన్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు (హనుమాన్‌జంక్షన్) :** హనుమాన్ జంక్షన్ లో కార్మికకర్షకులు ర్యాలీ నిర్వహించారు. వీరవల్లి, మల్లవల్లి, ఆరుగొలన సిరివాడ, బండారుగూడెం గ్రామాల్లో భవనిర్మాణ, సిఐటియు, సిపిఎం జెండాలు ఎగురవేశారు. సిపిఎం మండల కార్యదర్శి బేత శ్రీనివాసరావు, సీఐటియు మండల కార్యదర్శి నల్లి ఆంజనేయులు, భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాజనాల సురేష్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి - నందివాడ :** నందివాడ మండలం ఇలపర్రు పంచాయతీ లక్ష్మీనరసింహాపురం గ్రామంలో సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో పలు సెంటర్లలో జెండాలను రైతు సంఘం నాయకులు నీలం మురళీకష్ణరెడ్డి ఆవిష్కరించారు. ఆశా వర్కర్ కనకదుర్గ, సునీత, కపావరం, వెంకన్న పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** మండలం లోని ఆత్కూరు గ్రామంలో అన్నే రామారావు స్థూపం వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పతాకావిష్కరణ చేసి గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టీవి లక్ష్మణస్వామి, గ్రామ పార్టీ నాయకులు వెంకటరత్నం, వీరరాఘవులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** మండలంలోని గరికిపర్రు, పెనమకూరు, బొడ్డపాడు, యాకమూరు, తోట్లవల్లూరు, వల్లూరుపాలెం గ్రామాలలో జరిగిన కార్యక్రమాల్లో కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం. హరిబాబు, కృష్ణాజిల్లా రైతు సంఘం కార్యదర్శి పంచకర్ల రంగారావు,సిపిఎంజిల్లా సెక్రెటరీ సభ్యులు కే శివ నాగేంద్రం, మండల కమిటీ సభ్యులు కంభం కొండల బాబు పాల్గొన్నారు.

కంకిపాడులో మాట్లాడుతున్న ఎం.హరిబాబు

బందరులో ఎల్ఐసి కార్యాలయం వద్ద...

బందరులోని యుటిఎఫ్ కార్యాలయం వద్ద...

గుడ్లవల్లేరు మండలంలో..

గన్నవరం మండలంలో...

మొవ్వ మండలంలో...

పమిడిముక్కల మండలంలో..

నందివాడ మండలంలో..

మద్దతు తెలుపుతున్న ఎపి ఎన్‌జిఒ నాయకులు

కమ్యూనిటీ హెల్త్ అధికారుల సమ్మెకు సంఘీభావం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించాలని ఏపీ ఎన్‌జిజిఓ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అకురి.శ్రీనివాసరావు,ఏ వెంకటేశ్వరరావు లు డిమాండ్ చేశారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ న్యాయమైన డిమాండ్ లు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ నిరవధిక సమ్మెలో బాగంగా కలక్టరేట్ ధర్నా చౌక్ లో చేస్తున్న నిరసన కార్యక్రమానికి ఏపీ ఎన్ జి జి ఓ కష్ణా జిల్లా శాఖ ఆద్వర్యంలో గురువారం సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా అకురి శ్రీనివాసరావు మాట్లాడుతూ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే 23 శాతం హైక్,, ఎఫ్ఆర్ఎస్ నుండి మినహాయింపు ఇవ్వాలన్నారు. ఏపీ ఎంసిఎ, ఏపీ సి హెచ్ ఓ,అధ్యక్షురాలు ఝాన్సీ, శ్రావణి, కోఆర్డినేటార్స్ నాగబాబు, మణికంఠ ,శిరీష తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు అందజేత

ప్రజాశక్తి-గన్నవరం : రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి కులమత రాజకీయాలకతీతంగా సామాజిక పింఛన్లు అందజేస్తామని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హామీ ఇచ్చారు. విజయవాడ రూరల్ మండలం, రామవరప్పాడు గ్రామంలో గురువారం ఉదయం పింఛన్ లు పంపిణీ కార్యక్రమంలో యార్లగడ్డ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికులు తమ సమస్యలను ఎమ్మెల్యే దష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఆయన నిర్దిష్ట గడువులోగా వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొల్లా ఆనంద్, గ్రామ సర్పంచ్ వరి శ్రీదేవి, నబిగాని కొండ, సాంబు, కూటమి నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** పట్టణంలో పలు వార్డులు నియోజవర్గంలో పలు ప్రాంతాలలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్‌లను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా సిఎం చంద్రబాబు పాలన సాగుతుందనడానికి నేడు జరుగుతున్న పెన్షన్ల పంపిణీ కార్యక్రమమే పెద్ద నిదర్శనమన్నారు. టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు, నాయకులు పండ్రాజు సాంబయ్య పాల్గొన్నారు.

ఎంఎంసి చైర్మన్ కొల్లూరికి సత్కారం

ప్రజాశక్తి-అవనిగడ్డ : దివి మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమితులైన కొల్లూరి వెంకటేశ్వరరావును అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు సత్కరించారు. గురువారం వెంకటేశ్వరరావు స్వగహానికి వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జనసేన నేతలు రాజు, శ్రీనివాసరావు, చిలకలపూడి నారాయణరావు పాల్గొన్నారు.

సిసి రోడ్లు ప్రారంభం

ప్రజాశక్తి - పామర్రు: ప్రజా సమస్యలు పరిష్కరించి రాష్ట్రాన్ని అన్ని విధాల అభివద్ధి పథంలో నడిపించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మచిలీపట్నం పార్లమెంటు సభ్యుడు బాలసౌరి అన్నారు. గురువారం పామర్రులోని సాయి నగర్ లో మరియు ఫైర్ స్టేషన్ బజార్ లలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను ఆయన స్థానిక ఎమ్మెల్యే వరల కుమార్ రాజా తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా దగ్గు మిల్లి గ్రామ సర్పంచి చంద్రశేఖర్ ఎంపీ బాలసౌరికి వినతిపత్రం సమర్పించారు. తమ గ్రామంలో నిర్మిస్తున్న సామాజిక భవనానికి ఇప్పటికే 10 లక్షలు కేటాయించారని మరో 10 లక్షల నిధులు కేటాయించాల్సిందిగా ఆయన వినతిపత్రంలో పేర్కొన్నారు. జిల్లా ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షుడు వల్లూరుపల్లి గణేష్,జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్.ఎంపీడీవో కే.జ్యోతి పాల్గొన్నారు.